



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 104 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 24 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-




# విజన్ మిషనరీ

## ఏపీ దశ దిశ మార్చే లా చంద్రబాబు వినూత్న ఆలోచన..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు కొత్త సంకల్పం తీసుకున్నారు. ఇందు కోసం స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ ను ప్రకటించారు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశా లు కల్పించడమే లక్ష్యంగా ఈ విజన్ ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి

మిగతా 2లో..

## జనవరి 1
# యూఎస్ వీసా రూల్స్ చేంజ్




**వాషింగ్టన్ :** అమెరికా వీసా దొరకడం అంటే ఒకప్పుడు ప్రపంచాన్ని గెలిచినంత సంబరం.. ఇప్పుడు మాత్రం ఒక్కోటి మారుతూ వస్తున్నాయి. భారత్ పైనే అమెరికా ఆధారపడాల్సిన పరిస్థితి. దీంతో వీసా నిబంధనలు ఒక్కొక్కటిగా మారుతున్నాయి. అది కూడా వచ్చే జనవరి 1 నుంచే కావడం గమనార్హం. దీనిప్రకారం.. భారత్ లోని యూఎస్ ఎంబసీలో.. వీసా అపాయింట్ మెంట్లకు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఆ మేరకు సమయాన్ని తగ్గించడానికి మార్పులు చేస్తున్నారు. ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా అపాయింట్ మెంట్ రీషెడ్యూల్ అనేది కొత్త నిబంధనల్లో ముఖ్యమైనది. అయితే, రెండోసారి రీషెడ్యూల్ లేదా అపాయింట్ మెంట్ మిస్ చేసినా.. కొత్త అపాయింట్‌మెంట్ కోసం డబ్బు కట్టాల్సిందే. అది రూ. 15,730 వరకు

మిగతా 2లో..

## జాతీయ ఐక్యతకు
# కొత్త ముప్పు?



**బీహార్ :** ముస్లిం మైనారిటీల ఓటుబ్యాంక్ విషయంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబం నేతృత్వావన్ని వహిస్తోన్న రాష్ట్రీయ జనతాదళ్ అనుసరిస్తోన్న రాజకీయ వ్యూహాలు, బుజ్జగింపు వ్యవహారాలు అటు తిరిగి, ఇటు తిరిగి చివరిక దేశ ఐక్యతకే ముప్పులా పరిణమించాయనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమౌతోన్నాయి. బీహార్ సీమాంచల్ రీజియన్‌లో ఓటుబ్యాంక్‌ను పెంచుకోవడానికి ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు ఆర్జేడీ తెర తీసినట్టే కనిపిస్తోంది. కిషన్‌గంజ్, అరారియా, కతిహార్, పూర్నియా వంటి జిల్లాలు సీమాంచల్ రీజియన్ పరిధిలోకి వస్తాయి. ఇక్కడ ముస్లింల జనాభా అధికంగా ఉంటోంది. బంగ్లాదేశ్ నుంచి చోటు చేసుకుంటోన్నఅక్రమ చొరబాట్ల వల్ల సీమాంచల్ రీజియన్‌లో ముస్లిం జనాభా గణనీయంగా పెరగడం, వారిని ప్రసన్నం

మిగతా 2లో..

# సినిమాలు వేరు...జీవితం వేరు

## పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** నేను మీసం తిప్పితే రోడ్లు పడతాయా? నన్ను నా పని చేసుకోనివ్వరా? మీరంతా నాచుట్టూ మూగితే రోడ్లు ఎలా ఉన్నాయో నాకెలా కనపడుతుందంటూ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సినిమా హీరో కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉప ముఖ్యమంత్రి హోదాలో ఎక్కడ పర్యటించడానికి వెళ్లినా అభిమానులంతా చుట్టుముడుతుండటతో పనులకు ఆటంక కలుగుతోంది. తాజాగా ఆయన పార్వతీపురం జిల్లాలోని బాగుజోల గిరిజన

# అమరావతి రుణాలు అలా తీరుస్తాం

## నారాయణ క్లారిటీ-సీఆర్డీఏ కీలక నిర్ణయాలు..!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజధాని అమరావతికి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే అమరావతి రాజధానిలో పనుల్ని జనవరి నుంచి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులకు సీఆర్డీయే అథారిటీ సమావేశాల్లో ఆమోదముద్ర వేస్తోంది. ఇదే క్రమంలో ఇవాళ మరో రూ. 2723 కోట్ల మేర పనులకు సీఆర్డీయే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవాళ ఏపీ

మిగతా 2లో..

## మనీ రూటింగ్
# ఎలా జరిగింది?

## కాకినాడ పోర్టు వ్యవహారంలో ఈడీ దర్యాప్తు




**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్**

కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ వాటాల బదిలీపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ దూకుడు పెంచింది. వాటాల కొనుగోలుకు సంబంధించిన రూ. 494 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎలా వచ్చాయనే అంశంపై ఫోకస్

మిగతా 2లో..

## పేర్ని నానికి
# మరో షాక్ !

## రేషన్ దందాపై సిట్ దర్యాప్తు..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ డీలర్ గా ఉంటూ దాదాపు 4 వేల టన్నుల బియ్యం మాయం చేసిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి

మిగతా 2లో..

# రేవంత్ కరెక్ట్!

## బీజేపీ రాజు కుండబద్దలు కొట్టారు !



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

కొన్ని విషయాలలో బీజేపీ రాజు ముక్కు సూటిగానే వ్యవహరి స్తారు అనడానికి మరో ఉదాహరణ ఇది. ఏపీ బీజేపీ కానీ

మిగతా 2లో..

## పొలిటికల్ డ్రామాలు
# మృత్యుంజయ హోమాలు

## మాజీ ఎంపీ వీ హనుమంతరావు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

పుష్ప-2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ వద్ద గల సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట ఘటన ఇప్పుడు రాజకీయంగానూ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరూ మైకుల ముందుకు వచ్చి జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. విరుచుకుపడుతున్నారు. ప్రధానంగా ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవివరంగా వ్యాఖ్యానించడం.. అల్లు అర్జున్ మీడియా ముందుకు వచ్చి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అనడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అప్పటి నుంచి కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా అల్లు అర్జున్ పై ఫైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ స్పందించారు. అవును... సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర చర్చనీయాంశం అయిన వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ హనుమంతరావు స్పందించారు. ఇందులో భాగంగా... తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సమాచారం మాత్రమే ఇచ్చారని.. దానికి బెయిల్‌పై

మిగతా 2లో..

## నేను చెబితే
# చంద్రబాబు, పవన్ చెప్పినట్లే



**కర్నూలు, విశ్వంవాయిస్ న్యూస్ :**

కర్నూలు జిల్లా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో తాను చెప్పినట్లే పనులు జరగాలని, నేను చెబితే ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్లేననంటూ తేల్చిచెప్పారు ఎమ్మెల్యే పార్థసారథి. గత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి గెలిచిన డాక్టర్ పార్థసారథి అదోనిలో వైసీపీ కార్యకర్తలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గత ఐదు నెలలుగా మీకు సమయం ఇచ్చామని, ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతున్న వైసీపీ కార్యకర్తలు తక్షణం ఖాళీ చేసి కూటమి కార్యకర్తలకు ఆయా పనులు అప్పగించాలని హెచ్చరించారు. సోమవారం అదోనిలో కూటమి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైసీపీ కార్యకర్తలు ఆటలు సాగవని, తాము చెప్పినట్లు నడుచుకోవాలని వ్యాఖ్యానించారు. మధ్యాహ్న భోజన పథకం, రేషన్ షాపులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్ ఉద్యోగాల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలు తమ ఉద్యోగాలను స్వచ్ఛందంగా వదిలేయాలని చెప్పారు ఎమ్మెల్యే పార్థసారథి, తాను మంచిగా చెబుతున్నానని, వైసీపీ కార్యకర్తలు కూడా మంచిగా మర్యాదగా నడుచుకోవాలని వార్నింగి

మిగతా 2లో..

## ఘనంగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం



3

## గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీల సేవలు అభినందనీయం



3

# ఎడిటర్ వాయిస్

## సమ భావం!

రెండువేల ఏళ్లనాటి మనువాదం ఇప్పటికీ భారతీయ సమాజాన్ని ఏదో ఒక రూపంలో పీడిస్తూనే వుంది. 'స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త, కొడుకు సంరక్షణలోనే వుండాలని, వేధించి హింసించే భర్తను కూడా పూజించాలి' అనే పురుషాధిక్య భావజాలాన్ని ఆధునిక యుగంలోనూ చలామణీ చేసేందుకు మనువాదులు యత్నిస్తున్నారు. దానికి నిదర్శనమే నేటికీ కొనసాగుతోన్న లింగ వివక్ష. స్త్రీ పట్ల సమాజం ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తోందో తెలుపుతూ 'నువ్వు ఆడదానివి, గీత దాటకూడని దానివి, మచ్చపడితే మాయని దానివి' అంటుందని చెబుతారు అబ్బూరి ఛాయాదేవి. ఈ మచ్చలు, గీతలు స్త్రీలకే గాని పురుషులకు లేవంటుందీ సమాజం. ఈ సమాజంలో అమ్మాయిలకు అడుగడుగునా అవరోధాలే.. వారి కదలికలపై ఎన్నో ఆంక్షలు, నిర్బంధాలు. పాప-బాబు, అమ్మాయి-అబ్బాయి, మహిళ-పురుషుడు అన్న ఈ పదాల మధ్య గీతలు చెరిపేసి, సమానం అని చెప్పాలనుకున్నా, పురుషాధిపత్య భావజాలం ఏదోఒక రూపంలో మొలకెత్తుతూనే వుంది. ఇంట్లో కనీసం ఒక్క మగపిల్లాడైనా వుండాలని కోరుకునే భావన బలంగా వేళ్లూనుకుని వుంది. అమ్మాయిలైతే పెళ్లి తర్వాత అత్తవారింటికి వెళ్లిపోతారు, అదే అబ్బాయిలైతే వృద్ధాప్యంలో తమ బాగోగులు చూసుకుంటారని, తమకు ఆదరువుగా వుంటారని కొందరు తల్లిదండ్రులు భావిస్తుంటారు. కానీ, కొడుకు కంటే కూతురే నయమని అనుభవం చెబుతోంది. సమాజం అన్ని రంగాల్లోనూ మారుతున్నా అమ్మాయిలు- అబ్బాయిల పెంపకం విషయంలో మాత్రం పెద్దగా మార్పు చోటుచేసుకోలేదు. 'వాడికేం? మగమహారాజని/ ఆడా, మగా వాగినప్పుడే అర్థమైపోయింది/ పెళ్లంటే పెద్ద శిక్ష అని/ మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని/ మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే/ మమ్మల్ని విభజించి పాలిస్తోందని' అంటారు సావిత్రి. ఈ తరహా విభజన ప్రాథమిక పాఠ్యాంశాల నుంచి సాహిత్యం వరకూ, సీరియళ్ల నుంచి సినిమాల వరకూ అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం చూస్తూనే వున్నాం. విద్యలోనూ వివక్షతే. మగపిల్లలను బయట చదువులకు పంపించే తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపడానికి సంకోచిస్తారు. ఎవరో ఒకరినే చదివించాల్సిన పరిస్థితివుంటే అబ్బాయిలకే ప్రాధాన్యతనిస్తారు. పిల్లల పుట్టుక దగ్గర నుంచి పెంపకం వరకూ ఈ వివక్ష అడుగడుగునా కొనసాగుతూనే వుంది. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే పిండ దశలోనే అంతమొందిస్తున్నారు. 'జనాభా లెక్కల్లో స్త్రీలకంటే పురుషుల సంఖ్యే ఎక్కువ' అని కేంద్ర ప్రభుత్వం గత వందేళ్లుగా నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా పురుషాధిపత్య భావజాల ఫలితమే. 'భ్రష్టుడా! / అమ్మ రుణం తీరదురా/ అమ్మకు అమ్మవై పుడితే తప్ప' అంటారు ఆచార్య గోపి. ఈ మార్దవం అబ్బాయిల్లో జీర్ణించుకునేలా పెంచడం తల్లిదండ్రుల బాధ్యత. అమ్మాయి, అబ్బాయి సమానమేనన్న భావన ఇంటి నుంచి, చిన్న వయసు నుంచే మొదలవ్వాలి. అది తల్లిదండ్రుల బాధ్యత. ఇంటర్నెట్ యుగంలో సోషల్‌మీడియా, ఏఐ వంటి మాధ్యమాలు అందుబాటులో వున్న నేపథ్యంలో టీనేజ్ పిల్లల భావోద్వేగాలను నిశితంగా గమనిస్తుండాలి. ఒకవైపు కార్పొరేటీరణ, మరోవైపు మనువాదం నేర్పిన సనాతనధర్మం పురుష మెదళ్లలో చెత్తలా పేరుకుపోతోంది. ఈ చెత్తను తొలగించే బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులది, పాఠశాలలో ఉపాధ్యాయులది. ఇంట్లో తల్లిని, చెల్లినీ గౌరవించడం నేర్పాలి. బయటి స్త్రీలకు కూడా అంతే గౌరవ మర్యాదలివ్వాలి. పాఠ్యాంశాల్లోనూ అమ్మాయి-అబ్బాయి సమానమన్న భావన పాదుకొల్పాలి. ఆ దిశగా అబ్బాయిలను పెంచాలి. వారి మానసిక వికాసానికి తోడ్పడాలి. వంట చేయడం, ఇల్లు తుడవడం వంటివి కేవలం అమ్మాయిల పని మాత్రమే కాదు, అబ్బాయిలూ నేర్వాలన్న విజ్ఞత తల్లిదండ్రులే నేర్పాలి. 'అన్ని బాధ్యతల్నీ సమానంగా పంచుకునే మనం/ మన బరువు దించేందుకు చేయందించరేమని నిలదీయాలి/ మన పిల్లల నుంచైనా/ ఇంటి పనంటే ఇంతులది కాదని నేర్పాలి/ అమ్మాయిలతో పాటు అబ్బాయికీ అంట్లు తోమడం అలవాటు చేయాలి' అంటారు పాటిబండ్ల రజని. అబ్బాయిల పెంపకంలో ఈ తరహా మార్పు అవసరం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## యూఎస్ వీసా

ఉంటుంది. ఇది నాన్ రిఫండబుల్. కాగా, రెండోసారి రీ షెడ్యూల్ చేసిన సమయానికి వెళ్తే మళ్లీ డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండదు. యూఎస్ హెచ్-1బీ వీసా దుర్వినియోగం అనేది ప్రధాన సమస్యగా మారింది. దీంతో నిపుణులు మాత్రమే ఈ వీసాను పొందేలా జనవరి నుంచి కొన్ని మార్పులు చేశారు. జనవరి 17 నుంచి హెచ్-1బీ దరఖాస్తుదారులు తమ విద్యార్హత నేరుగా వారు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి సంబంధించినదని నిరూపించుకోవాలి. ఈ నిబంధన ప్రకారం.. ఎలాంటి స్పెషలైజేషన్ లేని వారు హెచ్-1బీ పొందడం కష్టం. ఐటీ ఉద్యోగాల కోసం.. కంప్యూటర్ సైన్స్ లేదా ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉంటేనే హెచ్-1బీ లభిస్తుంది. హెచ్-1బీ వీసా పొడిగింపు కూడా సులభం కానుంది. ఇమ్మిగ్రేషన్ అధికారులు గత ఆమోదాల ఆధారంగా పొడిగింపు అభ్యర్థనను కదిలించనున్నారు.

## జాతీయ ఐక్యతకు కొత్త ముప్పు?

చేసుకోవడానికి ఆర్జేడీ బుజ్జగింపు రాజకీయాలకు దిగడం వల్ల సామాజిక, రాజకీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తుందని, జాతీయ ఐక్యత గురించి ఆందోళనలు మరింత పెంచుతుందని విశ్లేషకులు అంచనా వేస్తోన్నారు. ఒకవంక బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా శాతం భారీగా తగ్గిపోతోంది. విభజన సమయంలో 42 శాతంగా ఉన్న హిందువుల జనాభా 2022 నాటికి కేవలం 7.95 శాతానికి పడిపోయిందని చరిత్రకారుడు జ్ఞానేష్ కుదాసియా స్పష్టం చేశారు. సీమాంచల్‌లో కొనసాగుతున్న బుజ్జగింపు వ్యవహారం కూడా బీహార్‌లో ఇలాగే హిందువుల జనాభా తగ్గడానికి కారణం కావచ్చని, దేశ ఐక్యతకు ప్రమాదకరమని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.సీమాంచల్ రీజియన్‌లో పరిధిలోని జిల్లాల్లో ఇప్పుడు ముస్లింలు.. జనాభాలో 40 నుంచి 70 శాతం వరకు ఉంటోన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం చూసుకుంటే కిషన్‌గంజ్ జిల్లాలో అగ్రస్థానంలో ఉంది. ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్న ప్రాంతం కావడం వల్ల ఆర్జేడీ, కాంగ్రెస్, ఏఐఎంఐఎం ఆధిపత్యం కోసం పోటీ పడుతోన్నాయి. ముస్లింలు మెజారిటీ సంఖ్యలో ఉండే నియోజకవర్గాలపై అధికంగా దృష్టి సారించాయి ఈ మూడు పార్టీలన్నీ కూడా. లాలూ ప్రసాద్ యాదవ్ సతీమణి, మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి తన నివాసంలో ఇస్లామిక్ ఆచారాలను పాటిస్తుండటం.. ఆ సామాజిక వర్గంతో ఆ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని మరింత ప్రస్ఫూటింపజేస్తోందనేది విమర్శకుల వాదన. ఇలాంటి ప్రయత్నాలు విభజనను పెంచుతాయి. దేశ విభజన, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో బీహార్ ముస్లిం జనాభా వివాదాస్పద పాత్రలు పోషించినట్లు చారిత్రక సూచనలు సూచిస్తున్నాయి. సింధ్ అసెంబ్లీ సభ్యుడు ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ వాదనలను బలపరిచాయి. పాకిస్తాన్ ఆవిర్భవించడానికి బీహార్ ముస్లింలు కృషి చేశారంటూ తేల్చి చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్జేడీ, దాని మిత్రపక్షాల బుజ్జగింపు విధానాలు పౌరసత్వ సవరణ చట్టం వంటి సంస్కరణల పట్ల వ్యతిరేకతను నింపాయి. ఇది హింసకు గురైన మైనారిటీలను రక్షించే లక్ష్యంతో పని చేస్తోంది. ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై ఎడతెగని దాడులు కొనసాగుతున్నప్పటికీ వారి దుస్థితిని విస్మరిస్తూనే, ముస్లిం ఓట్ల కోసం ఆయా పార్టీలు నిరంతర ప్రయత్నాలు సాగిస్తోన్నాయి.

## రేవంత్ కరెక్ట్!

తెలంగాణా బీజేపీ కానీ సినీ హీరో అల్లు అర్జున్ ఇష్యూలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తప్పు పడుతోంది. విమర్శలు చేస్తోంది అయితే అదే బీజేపీకి చెందిన సీనియర్ నాయకుడు ఏపీ శాసనసభలో బీజేపీ పక్ష నాయకుడు అయిన విష్ణు కుమార్ రాజు బెనిఫిట్ షోలు రద్దు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అంటూ తనదైన డెసిషన్ చెప్పేశారు. అయితే ఇది వ్యక్తిగత అభిప్రాయం అంటూనే ఆయన చెప్పాల్సింది చెప్పారు. ఆయన తాజాగా మీడియాతో మాట్లాడుతూ తన అభిప్రాయం అంటూనే బెనిఫిట్ షోల మీద గట్టిగానే కామెంట్స్ చేశారు. ఈ కల్చర్ ని పూర్తిగా రద్దు చేయాలని కూడా కోరారు. దీని వల్ల సామాన్యులు జేబుకు చిల్లు పడుతోంది అని అన్నారు. ఇక ఈ బెనిఫిట్ షోలు వేసుకుంటే లబ్ది పొందే వారు ఎవరు అని ఆయన ప్రశ్నించారు. మూడు వందల ఖరీదు చేసే టికెట్ ని మూడు రెట్లు పెంచి తొమ్మిది వందలకు అమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సగటు జనాల సినీ వ్యామోహాన్ని ఈ విధంగా వాడుకుంటున్నారు అని ఆయన హాట్ కామెంట్స్ చేశారు. డబ్బుతో పాటు అక్కడ జరిగే తొక్కిసలాటలో సామాన్యుల ప్రాణాలు కూడా పోతున్నాయని అన్నారు. అల్లు అర్జున్ ఇష్యూలో తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రి ఇది రాజకీయ ప్రతీకార చర్యగా భావించవచ్చునని, అలాగే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అల్లు అర్జున్ అరెస్ట్ ని తప్పు పట్టవచ్చు కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి చేసినది కరెక్ట్ అని రాజు ఫుల్ క్లారిటీతో చెప్పారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి గురించి మెసేజ్ కూడా చేశాను అని ఆయన అన్నారు. %ూశ్రీంశీ =ముం% - బిగ్ బ్రేకింగ్... అల్లు అర్జున్ కు పోలీసుల నోటీసులు! దీంతో ఇపుడు బీజేపీ రాజు గారి కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇప్పటిదాకా కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల నుంచి రేవంత్ రెడ్డి నిర్ణయానికి మద్దతు వచ్చింది. బీజేపీ అయితే రేవంత్ రెడ్డి సర్కార్ మీద విమర్శలతో దాడి చేస్తోంది. అక్కడ ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులూ రేవంత్ రెడ్డి సర్కార్ ని ఈ విషయంలో కార్నర్ చేస్తున్నారు అయితే ఏపీ బీజేపీలో కీలకంగా ఉన్న నేత విష్ణు కుమార్ రాజు రేవంత్ రెడ్డి గుడ్ జాబ్ చేస్తున్నారు ఆయన చేసినది కరెక్ట్ అని ప్రశంసించడం అంటే ఇది కమలం పార్టీ పరంగా సంచలనమైన ప్రకటనగా చూడాల్సి ఉంది. బీజేపీలో ఇది భిన్న వాదనగా కూడా చూడాల్సి ఉంది. అయితే విష్ణు కుమార్ రాజు తన సొంత అభిప్రాయమని చెప్పారు. కానీ పాలిటిక్స్ లో ప్రజా జీవితంలో సొంత అభిప్రాయాలు ఏవీ ఉండవు, మీడియా ముఖంగా ఆయన తన ఒపీనియన్ చెప్పాక కచ్చితంగా అది హైలెట్ అయి తీరుతుంది. మొత్తానికి రాజు గారు తన సొంత పార్టీతోనే ఈ విషయంలో డిఫర్ అవుతున్నారని అంటున్నారు. అయితే ఆయన ప్రజా కోణంలో మాట్లాడారని కూడా అంటున్నారు బెనిఫిట్ షోలు కల్చర్ వద్దు అన్నది ఆయన చెప్పిన విషయమని సామాన్యుల పక్షాల ఆయన మాట్లాడారని మరో వైపు ఆయనకు మద్దతు దక్కుతోంది. ఏది ఏమైనా విష్ణు కుమార్ రాజు ఈ హీటెడ్ ఇష్యూలో తన వాయిస్ వినిపించి తన సైడ్ ఏంటో కూడా చెప్పేశారు. మరి ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది.

## విజన్ మిషనరీ

కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందిం చారు. కేంద్రంలో ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 కి అనుగుణంగా చంద్రబాబు తన విజన్ ను స్పష్టమైన లక్ష్యాలతో ప్రకటించారు. నెంబర్ ఒన్ గా ఏపీ అంతరాలు లేని సమాజం ఆవిష్కరణ తో పాటుగా ఆరోగ్యం - ఆనందం అందించేలా చంద్రబాబు తన విజన్ ను ఆవిష్కరించారు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరు లు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పది సూత్రాలతో ఈ విజన్ రూపొందించారు. 2047 విజన్ లో ప్రధానంగా సమయం ఉన్నప్పుడు పని చేయటం.. అవసరం ఉన్న సమయంలో పని చేయించుకోవటం విధానంగా తీర్చి దిద్దారు. డిజిటల్ లెర్నింగ్ కు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అదే విధంగా టెలిమెడిసన్ సౌకర్యాలు.. అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా విజన్ ను సిద్దం చేసారు. అన్ని రంగాల్లోనూ అగ్రపథాన స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూనే... ఆర్థిక కార్యకలాపాలు చేపడతారు. ప్రతీ ఇంటి కి మేలు జరిగే ఈ విజన్ లో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. పేదరికం లేని సమాజం కోసం కుటుంబం యూనిట్‌గా ఇంటి స్థలం, మంచి నీరు, 24 గంటల విద్యుత్, వంటగ్యాస్, మరుగు దొడ్లు, మురుగునీటి పారుదల సౌకర్యం, సోలార్ రూఫ్‌టాప్, డిజిటల్ కనెక్టివిటీ, రాయితీపై సౌర విద్యుత్తు వంటి అనేక సౌకర్యాలు కల్పించేలా ప్రతిపాదనలు చేసారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు చేయాలనేది మరో ప్రధాన లక్ష్యం. ప్రతీ కుటుంబానికి సామాజిక భద్రత తో పాటు సంక్షేమ పథకాలు, అందరికీ ఆరోగ్యం, విద్య, స్కిల్, మౌలిక సౌకర్యాలు, విస్తృత ఆరోగ్యసేవలు, బీమా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. మహిళల కోసం మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దే ఆలోచనలకు విజన్ 2047 లో ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా మహిళలకు ఇంటి నుంచే పనిచేసుకుని ఆదాయం పొందే విధానం అందు బాటు లోకి తీసుకురానున్నారు మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక మద్దతివ్వనున్నారు. మహిళా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. సీనియర్ సిటిజన్స్‌కు పొదుపు సంఘాలు ఏర్పాటు చేస్తారు. పర్యాటక ఆదాయాన్ని 4 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణ యించుకున్నారు. ఉపాధి, ఉద్యోగాలకు పారిశ్రామిక పార్కులు, టౌన్‌షిప్స్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు ఆవిష్కరించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి విజన్ - 2047 లో ప్రాధాన్యత ఇచ్చారు. రైతుకు వ్యవసాయంలో సాంకేతికతను ప్రోత్సహించనున్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించటం లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగా ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ ఖర్చుల తగ్గింపు వంటి వాటిని ప్రస్తావిం చారు. ఇదే సమయంలో భూమి సారం పెంపు, పంటల మార్పిడి, అధిక విలువ కలిగిన పంటల సాగు, ఆక్వా క్లస్టర్ల ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఇక, వ్యవసాయంలో సౌర విద్యుత్ వినియో గం, ఈ-ట్రాక్టర్ల వాడకం, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్ వినియోగం పైన విజన్ ఆవిష్కరించారు. అదే విధంగా చీడపీడల గుర్తింపు, నియంత్రణకు ఉపగ్రహ సాంకేతికతకు ప్రాధాన్యమిస్తారు. ఆక్వాతో పాటు మామిడి, అరటి, మిరప, కాఫీ, పామోలిన్, సుగంధ ద్రవ్యాల పంటలకు స్పెషల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. అగ్ర స్థానమే లక్ష్యంగా విజన్ -2047 లో అభివృద్ధికి పెద్దపీట వేసారు. అందులో భాగంగా కోల్‌కతా- చెన్నై రైలు మార్గంలో 2 లైన్లను 4 లైన్లు చేసే ప్రణాళిక సిద్దమైంది. రాష్ట్రాన్ని ఉత్పత్తి రంగ హబ్‌గా తయారు చేయనున్నారు. విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్శిటీ ఏర్పాటు, విమానాల మరమ్మతుల సెంటర్ పెట్టనున్నట్లు విజన్ లో వెల్లడించారు. జలరవాణా పునరుద్ధరించేలా కొత్త ప్రణాళికలను ఆవిష్కరించనున్నారు. సమ్మిళిత వృద్ధి, పేదరికం లేని సమాజం అనేది మంత్రం గా ఈ విజన్ అసలు లక్ష్యం. గతంలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన చేయటం లక్ష్యంగా పేర్కొన్నారు.

## సినిమాలు వేరు

గ్రామానికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అభిమానులను హెచ్చరించిన పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా అక్కడి అభిమానులు చుట్టుముట్టారు. దీంతో పవన్ కల్యాణ్ వారికి క్లాస్ తీసుకున్నారు. అంతేకాదు.. గట్టి హెచ్చరిక కూడా చేశారు. తనను పనిచేసుకోనివ్వాలని, ఇలా చుట్టుముడితే పనిచేసుకోలేదని, మీరంతా సినిమాల గురించి అడుగుతున్నారని, తాను ఇక్కడి రోడ్లు ఎలా ఉన్నాయో పరిశీలించి వాటిని బాగుచేయించడానికి వచ్చానన్నారు. అలా కాకుండా మీరంతా నన్ను చుట్టుముట్టి సినిమాల గురించి అడిగితే మీకు సరైన రోడ్లు రావన్నారు. తాను సినిమాలో మీసం తిప్పితే, ఛాతీ కొట్టుకుంటే రోడ్లు పడవని, తాను వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగితేనే రోడ్లు పడతాయన్నారు. మీసం తిప్పండి అంటే రోడ్లు రావు ఈ పనులమీద తాను ఇక్కడకు వస్తే మీసం తిప్పండి.. అది చేయండి.. ఇది చేయండి అంటారని, తనను పనిచేసుకోవాలని వారందరినీ కోరారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. ఎన్నో కష్టాలకు ఓర్చి, ఎన్నో ఇబ్బందులను తట్టుకొని, అవమాలన్నింటినీ ఎదురించి ఉప ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన చక్కగా పనిచేస్తే రాజకీయాల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని, దానికోసం పవన్ ఎంతో కష్టపడుతున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల్లోనే హీరో కాదని, నిజ జీవితంలో కూడా పవన్ కల్యాణ్ నిజమైన హీరో అంటూ కొనియాడుతున్నారు. పవన్ కల్యాణ్ నుంచి వచ్చే సంవత్సరం హరిమర వీరమల్లు, ఓజీ సినిమాలు విడుదలవుతాయి. హరీష్ శంకర్ దర్శకత్వంలో చేస్తున్న చిత్రం మాత్రం 2026లో వచ్చే అవకాశం ఉంది. రాజకీయాల్లో బిజీగా ఉండటంవల్ల వీటితర్వాత కొత్త సినిమాలు చేసే అవకాశాలు కూడా లేవు. ఈ విషయంలో పవన్ కల్యాణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

## రుణాలు అలా తీరుస్తాం

సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ భేటీలో సీఎం చంద్రబాబుతో మున్సిపల్ మంత్రి నారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి రుణాల చెల్లింపుకు ఇబ్బంది లేకుండా 102 కోట్లు చెల్లించాలని నిర్ణయించారు. వచ్చే జూన్ 12 నాటికి లక్షా 18 వేల ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించనున్నారు. అలాగే అమరావతిలో మొత్తం రూ. 2723 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. అమరావతిపై ఇప్పటికీ వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఆరోపించారు. అమరావతి కోసం తీసుకున్న భూములను అమ్మడం ద్వారా లోన్ లు కడతామని తెలిపారు. అమరావతిలో వచ్చే ఆదాయంతో నే తిరిగి రుణాలు చెల్లిస్తామన్నారు. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ఈ రుణాలు తీరుస్తామన్నారు. పోర్టులు,మానుఫాక్చర్,ఎలక్ట్రానిక్, ఐటీ పరిశ్రమలతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎవరెంత దుష్ప్రచారం చేసినా మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## మనీ రూటింగ్ ఎలా జరిగింది?

చేసిన ఈడీ అధికారులు మనీ రూటింగ్ వెలికితీసే పనిలో పడినట్లు సమాచారం. కాకినాడ సీ పోర్టు, కాకినాడ్ సెజ్ ల్లో రూ.3,600 కోట్ల విలువైన వాటాలను కేవీప్పీఎల్ ఓనర్ కేవీ రావు నుంచి బలవంతంగా తీసుకున్నారనే ఆరోపణలపై ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసుతో లింకులున్న అందరినీ విచారణకు రమ్మంటూ నోటీసులిచ్చిన ఈడీ అధికారులు మరోవైపు వాటాల కొనుగోలుకు సంబంధించి నిధులు ఎలా సమకూర్చుకున్నారనే విషయమై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వాటాలను కొనుగోలు చేసిన ఆర్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడ సీపోర్టు, సెజ్ యజమానులకు చెల్లించిన రూ.494 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు సమకూర్చారు? దీని వెనుక ఎవరున్నారు? అనే కోణంలో ఈడీ అధికారులు కూపీ లాగుతున్నారు. దీనికి సంబంధించి కొన్ని కీలక ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కేవీప్పీఎల్లోని 41.12% వాటాల విలువ దాదాపు రూ.2,500 కాగా, దాన్ని తక్కువగా అంటే రూ.494 కోట్లకు విలువ కట్టిన విషయంలో ఎలాంటి పద్ధతులు అవలంబించారనే విషయంపై ఈడీ ప్రధానంగా ఫోకస్ పెట్టిందంటున్నారు. కార్పొరేట్ డిపాజిట్ అగ్రిమెంట్ కింద 2020 జులై 10న రూ.100 కోట్లు, ఆ తర్వాత 2021 ఫిబ్రవరి 9న మిగతా రూ.394 కోట్లు చెల్లించింది. ఆయా చెల్లింపులు జరగటానికి కొన్నాళ్ల ముందు, అరో ఇన్ ఫ్రా లావాదేవీలపైనా ఈడీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించుకున్న అధికారులు అరబిందో ఇన్ ఫ్రా డైరెక్టర్లను ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిందితులైన చెన్నైకు చెందిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్పీ ఆడిట్ సంస్థ ప్రతినిధులను విచారించి, వారి స్టేట్మెంట్లను రికార్డు చేసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల్లో కాకినాడ్ సీపోర్టు సంస్థ రూ.965 కోట్లు ఎగవేసిందంటూ ఈ ఆడిటింగ్ సంస్థ నివేదిక తయారుచేసింది. పోర్టు వాటాలు అరబిందోకు బదిలీ అయిన వెంటనే ఈ నివేదికను మార్పు చేసి పన్ను ఉల్లంఘనలను కేవలం రూ.9.03 కోట్లకు తగ్గించింది. ఇలా ఎందుకు చేశారు? ఎవరు చేయమన్నారు? అని ఆడిటింగ్ సంస్థకు చెందిన ఆడిటర్లను ఈడీ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో ఆడిటర్ల నుంచి కీలక విషయాలను రాబట్టినట్లు సమాచారం. మరోవైపు ఈ కేసుకు సంబంధించి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడు సోదరుడైన అరబిందో యజమాని పెనక శరత్ చంద్రారెడ్డికి మరోసారి నోటీసులు జారీ చేయనుంది. గతంలో వీరిద్దరికీ నోటీసులివ్వగా పార్లమెంట్ సమావేశాలు ఉన్నకారణంగా విజయసాయి, ముందస్తు కార్యక్రమాల వల్ల శరత్ చంద్రారెడ్డి హాజరుకాలేదు. దీంతో వారికి మరో తేదీన రమ్మనమని పిలిచే అవకాశం ఉంది.

## మరో షాక్ !

పేర్నినాని భార్య జయసుధతో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులు ఇప్పటికే విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీంతో పోలీసులు నిన్న వాళ్ల ఇంటికి వెళ్లి లుక్ అవుట్ నోటీసులు కూడా అంటించి వచ్చారు. గతంలో రేషన్ డీలర్ గా ఉంటూ రేషన్ బియ్యం మాయం చేసిన పేర్ని నాని భార్య జయసుధ.. ఆ తర్వాత అందులో కొంత మొత్తానికి ఖడీడీలు తీసి ప్రభుత్వానికి బకాయి చెల్లించారు. అయితే అసలు ఇక్కడి నుంచి మాయం చేసిన బియ్యం కాకినాడ పోర్టుకు చేరిందా లేక మరెక్కడికైనా పంపించారా అన్న కోణంలో దర్యాప్తు జరుగుతోంది. పోలీసులు సకాలంలో పేర్ని కుటుంబానికి నోటీసులు ఇచ్చి విచారణ చేయకపోవడంతో వారు తప్పించుకున్నారన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్ని ఫ్యామిలీ వ్యవహారంపై స్పందించారు. పేర్ని నాని పేదల బియ్యం మాయం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు దొంగలా తప్పించుకుని తిరగడమెందుకన్నారు. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫార్సు చేస్తానని వెల్లడించారు. విచారణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని తెలిపారు. దీంతో ప్రభుత్వం కూడా పేర్ని కుటుంబాన్ని పోలీసులు వదిలేయడంపై సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే తప్ప వాస్తవాలు బయటికి రావని సర్కార్ పెద్దలు భావిస్తున్నారు.

## మృత్యుంజయ హోమాలు

ఉన్న అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా.. ఈ వ్యవహారాన్ని చాలా మంది రాజకీయంగా వాడుకుంటున్నారని.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని ఒకరు, కక్ష సాధింపు చర్యలు అని మరొకరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా... రాష్ట్రంలో పరిస్థితులు బాగా లేవని అంటున్న కిషన్ రెడ్డి.. మణిపూర్ అల్లర్ల గురించి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ ఘటనపై బీఆరెస్, బీజేపీ నాయకులు శవాల మీద పేలాలు ఏరుకుంటున్నట్లు చేస్తున్నారని.. అల్లు అర్జున్, అల్లు అరవింద్ ల మాటలు నమ్మొద్దని సూచించిన వీహెచ్... ఈ ఘటనపై పొలిటికల్ డ్రామాలు బంద్ చేయాలని.. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలని.. శ్రీతేజ కోలుకోవాలని అంతా కోరుకుందామని అన్నారు. అంతే కాకుండా... కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ చావు బ్రతుకుల మధ్య ఉన్నాడని.. ఈ సమయంలో ఆ బాలుడి కోసం అల్లు అర్జున్ మృత్యుంజయ యాగం చేయాలని సూచించారు. ఈ ఘటనలో ఏం జరగకముందే సినిమా ఇండస్ట్రీ ఆంధ్రకు రావాలని ఆఫర్లు ఇస్తున్నారని మండిపడ్డారు. అసలు ఫిల్మ్ ఇండస్ట్రీని తెలంగాణకూ తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని తెలిపారు.

## చంద్రబాబు, పవన్ చెప్పినట్లే

చ్చారు. కొంతమంది తమ సహనాన్ని పరీక్షిస్తున్నారని, తమను తొలగిస్తున్నట్లు లెటర్లు తెమ్మంటున్నారని చెప్పారు. నేను లెటర్లు తెచ్చి ఇవ్వడం కుదరదు. నేను చెప్పానంటే చంద్రబాబు చెప్పినట్లే.. నేను చెప్పానంటే పవన్ కల్యాణ్ ఆవేశంగా చెప్పినట్లేనంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఎమ్మెల్యే ప్రకటించగానే కూటమి కార్యకర్తలు అదోనిలోని ఐదు రేషన్ షాపులకు తాళాలు వేశారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
మంగళవారం / డిసెంబర్/24/2024

www.viswamvoice.com

# సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది

## ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట విశ్వంవాయిస్ న్యూస్ :** నేషనల్ హైవే నుండి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పరిశీలించారు.సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సత్యానందరావు తెలియజేశారు.

# 470 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆలమూరులో గంజాయి రవాణాతో పాటు విక్రయిస్తున్న ఓవ్యక్తిని పోలీసులు అరెస్ట్‌చేశారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన బాడితిపోయిన గణేష్ (25) అనే యువకుడు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అతడిని యానం వెళ్లే గోదావరి ఏటిగట్టు వద్ద ఆలమూరు సమీపంలో అదుపు లోకి తీసుకున్నామన్నారు.అతడి వద్ద నుంచి 470 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. గణేష్ తో పాటుగా అతనికి గంజాయి అమ్మిన మరొక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.ఈ కేసు విషయంలో పోలీస్ సిబ్బందిని ఉన్నత స్థాయి అధికారులు అభినందించారు.ఈ దాడిలో తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, వీఆర్వో భారతి, వీఆర్ఏ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ ప్రభాకర్,రవి,సురేంద్ర,పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 57 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం .జె .వి . భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం

## నా వారసుడిగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్‌ను ప్రోత్సహించండి

### రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి







**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తన వారసుడి గా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ను ప్రోత్సహించాలని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సోమవారం హుకుంపేట లోని గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్ లో డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ తన వారసుడిగా రవికిరణ్ ప్రోత్సహించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. రక్తదానం చేయడం వల్లన మరో ముగ్గురు ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అన్నారు. దేశంలో 30 లక్షల యూనిట్లు రక్తం కొరత ఉందని తెలిపారు. రక్తదానంతో పాటు అవయవ దానం కూడా చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, శాంతారాం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందు కు కృషి చేస్తున్నామని అన్నారు. శాంతారాం ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో రక్తం కొరత వలన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేయడం వల్ల మరో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చునని సూచించారు. రక్తం దానం చేసిన వారికి రెండు మూడు రోజుల్లోనే తిరిగి రక్తం చేరుతుందని వివరించారు. పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీస్సులు డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ అందజేశారు. దీర్ఘ ఆయురారోగ్యాలతో జీవించాలని పూజలు నిర్వహించారు. ఎన్.టీ.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు వెంకటేశ్వరరావు, గంగిన హనుమంతరావు, బొప్పన నాగేశ్వరరావు, ఎంఎంఎల్ రాజు, ఆశిల అప్పారావు,రామకృష్ణ, గోపి,చలుమూరి సత్యనారాయణ, సింగారపు సత్యనారాయణ, కొప్పుశెట్టి వెంకటరమణ, కంచిపాటి గోవింద్,సంగారెడ్డి సుబ్బాయమ్మ, ఈ.అప్పల నాయుడు,జే. ధనరెడ్డి,ఎం. నాగేశ్వరి,కే. జ్యోతి, అనంత,సత్యవతి నాగమణి గోలు సత్యవతి కోరుమల్లి శేఖర్,నిమ్మల అప్పారావు,16వ నాయకులు టిడిపి నాయకులు కాటూరి ప్రభాకర్ రావు,వి.శివ కోరుమల్లి శేఖర్,బుంగ సంసోను, మాడుగుల వినయ్,19వ టిడిపి నాయకులు కె. రమేష్ ,బి. ప్రసాద్,గుత్తుల అప్పారావు, పల్లి సాయి,శీలం గోవిందు, అన్నం దేవుల చంటి,మానుపాటి తాతారావు,మార్గాన్ని సత్యనారాయణ,మజ్జి పద్మ, బిక్కిన సాంబ,దారా అన్నవరం, నల్లం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన కుటుంబానికి భరోసా

## ఉపాధికి మూడు కుట్టు మిషన్లు అందచేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

### భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున పలువురికి ఆర్థిక సహాయం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయిన టైలర్ మల్లిబాబు కుటుంబానికి తక్షణం ఉపాధి కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్వయంగా తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున, 11వ డివిజన్ కమిటీ సభ్యుల తరపున సహాయం అందించారు. అలాగే ఆ గృహిణికి తక్షణం డ్వాక్రా రుణం అందేలా చర్యలు చేపట్టారు. వారి పిల్లలకు స్కూలు నుంచి పుస్తకాలు, చదువుకు సంబంధించిన ఇతర మెటీరియల్ ఉచితంగా అందేలా ఏర్పాట్లు చేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, చదువు నిమిత్తం పలువురు విద్యార్థులకు భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ 11వ వార్డులో నివసిస్తున్న ఈ కుటుంబం షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయారని, కుట్టు మిషన్లు, కుట్టడానికి ఇచ్చినవన్నీ కాలిపోయాయని, ఈ విషయం వార్డు లోని తమ టీడీపీ నాయకులు చెప్పడంతో వెళ్ళి చూశామని చెప్పారు. అవసరమైన ఎంతోమందికి సాయం చేస్తున్న తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ కుటుంబానికి కూడా సాయం చేయాలని రూ.30 వేలుతో కుట్టు మిషను ఇచ్చామన్నారు. అలాగే వార్డు కమిటీ సభ్యులు, ఇతర నాయకులు మరో కుట్టు మిషను, మహిళల సహకారంతో మరో మిషను ఇలా మూడు మిషన్లు నేడు అందచేశామని వివరించారు. ఆ మహిళ డ్వాక్రా గ్రూపులో ఉన్నందున వ్యాపారానికి అవసరమయ్యే పెట్టుబడి కోసం సిఎన్ఎం దృష్టికి తీసుకు వెళ్లి తక్షణం ఒక్కరోజులో రూ.లక్ష డ్వాక్రా రుణం మంజూరు అయ్యేలా చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పిల్లలు చదువుతున్న శశి విద్యా సంస్థ యాజమాన్యంతో మాట్లాడి వారికి అవసరమైన పుస్తకాలను, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇచ్చేలా చర్యలు చేపట్టామని తెలిపారు. రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సర్వం



కోల్పోయిన ఆ కుటుంబం తెల్లవారేసరికి ఏమీలేని పరిస్థితిలోకి వచ్చిందని, వారికి మళ్ళీ ఉపాధి కల్పించడానికి తమ వంతు కృషి చేశామని చెప్పారు. అవసరమైన పేదలకు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎప్పుడూ ఏదో ఒక విధంగా సాయం చేస్తున్నామని, దీనివల్ల వారి అవసరం పూర్తిగా తీరిందని చెప్పడంలేదన్నారు. కాని వారికి కొంత ఉపశమనం, ఊరట కలుగుతుందన్నారు. అందుకే నగరంలో ఉన్న ధనవంతులు అవసరార్థులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో ముందుకు రావాలని కోరుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారంతా మనసుతో ఆలోచించి సాయం చేయడానికి ముందుకు వస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్, స్థానిక నాయకులు రేగేటి సూరిబాబు, గరికిన రామారావు, ఓపన్‌జీవీ శ్రీను, గెద్దాడ బాబురావు, వెంకటేశ్వరరావు, వెంకన్నదొర, బుడ్డిగ రవి, ఉర్లంకల లోకేష్, మొకమాటి సత్యనారాయణ, దాస్యం ప్రసాద్, చాపల చిన్నరాజు, కేబుల్ మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌కు 434 ప్రజా ఫిర్యాదులు

**కాకినాడకలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం మొత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలలో (పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జే వెంకటరావు, జేడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణ రావు, సీపీవో పీ త్రినాథ్ తదితర అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-434 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజిఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు వివిధ సమస్యలపై అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి లబ్ధిదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం ఇవ్వాలన్నారు. శాఖల వారీగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను సస్పెండ్ చేయాలి

## సిఐటియు మండల కన్వీనర్ డి. ఆదిలక్ష్మి



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** అంబేద్కర్‌పై తప్పుడు వ్యాప్తి చేసిన అమిత్ షా పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని సిఐటియు మండల కన్వీనర్ డి. ఆదిలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో సోమవారం చెల్లూరు గ్రామం సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ అవమానించేలా అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్వార్థపూరిత రాజకీయాల కోసం అంబేద్కర్ పేరు వాడుకుని, గెలిచిన తర్వాత రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేసిన ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న రాజకీయ నాయకులను హెచ్చరిస్తున్నామ న్నారు. అంబేద్కర్ పై పలు వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే పార్లమెంటు నుండి సస్పెండ్ చేయాలని, కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు సిహెచ్ సత్యవేణి, ఎం కమల, డి చంద్రకుమారి, దళితవాడ అంబేద్కర్ నగర్ కాలానికి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీల సేవలు అభినందనీయం

**ఏలూరు,విశ్వంవాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీ లు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆనందం సుబ్బారావు అధ్యక్షతన సోమవారం శ్రీ సీతారాంభర్తియా కళ్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పీఎంపీలు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలందించుటలో ప్రధాన భూమిక ను పోషిస్తున్నారని అన్నారు.ప్రాథమిక వైద్య సేవలను సామాజిక సేవగా తీసుకోవాలని అన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల నిలిచిపోయిన కమ్యూనిటీ పారా మెడిక్స్ శిక్షణ ను తిరిగి కొనసాగించే విధంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి కి తీసుకుని వెళ్తామని హామి ఇచ్చారు.ముందుగా పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,



రాష్ట్ర కార్యదర్శి వీబీటీ రాజు,జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు లు జ్యోతి ప్రజ్వలన చేసారు.ఏలూరు ఎస్ఎమ్ఆర్ గ్రూప్ చైర్మన్ ఎస్ఎమ్ఆర్ పెదబాబు, ఏపీఎస్ఆర్టీసి విజయవాడ జోన్ చైర్మెన్ రెడ్డి అప్పలనాయుడు, ఎక్స్ డీసీసీబీ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాస్, టీడీపీ ఏలూరు పార్లమెంట్ ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పుప్పాల హరీష్,సీఎన్ఆర్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ చెరుకూరి నరేన్,పీఎంపీ రాష్ట్ర కోశాధికారి ఎస్ వేణుగోపాల్,జాతీయ సహాయ కార్యదర్శి,రాష్ట్ర సహాయ కార్యదర్శి కె జనార్ధన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు,రాష్ట్ర మీడియా కన్వీనర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, కార్యదర్శి పి దేవానందంలు పీఎంపీ లను ఉద్దేశించి ప్రసంగించారు.జిల్లా కార్యదర్శి ఎమ్ జయరాం స్వాగతం పలుకగా అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో శ్రీ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బి కృష్ణ,శ్రీ కృష్ణ ఫెర్టిలిటీ సెంటర్ వైద్య నిపుణులు డాక్టర్ రోషిణి గుండెపనేని పలు వ్యాధుల గురించి,సంతాన సాఫల్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్కే పరమేశ్వరులు,కోశాధికారి ఎమ్ జితేంద్ర, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, సహాయ కార్యదర్శి ఎన్ సుబ్బారావు,సభ్యులు శ్రీనివాస నగేష్, సురేష్,భానుప్రసాద్ లతో పాటు అన్ని మండలాల సభ్యులు హాజరయ్యారు.



## రాయవరం ఎస్సైగా సురేష్‌బాబు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరం పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా డి.సురేష్‌బాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రాయవరం ఎస్సైగా ఉన్న పి.బుజ్జిబాబు మండపేట రూరల్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు. మండపేట రూరల్ ఎస్సైగా పనిచేసిన సురేష్ బాబు రాయవరం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభా కాంక్షలు తెలిపారు.



## విద్యార్థులకు ఆధునిక వేమన శతకం, శిష్య శతకం అందజేత

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ ప్రచురణ కర్త తురగా కృష్ణ కుమార్ సోమవారం మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల, ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తమ సంస్థ ద్వారా ముద్రించిన ఆధునిక వేమన శతకం, కడిమిళ్ళ వరప్రసాద్ రచించిన శిష్య శతకం పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందడానికి శతక సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందని తురగా కృష్ణకుమార్ అన్నారు. నేటి విద్యార్థులు మాతృభాషకు దూరం అవ్వడం వల్ల నైతిక విలువలతో కూడిన విద్య అందడం గగనమవుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ విద్యార్థులకు అందించడం తురగా కృష్ణకుమార్ గొప్పదనానికి నిదర్శనమని ఎంఈఓ 1 భమిడిపాటి అప్పాజీ అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పసలపూడిలో డిసీ అధ్యక్షుడుకు ఘన సత్కారం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పసలపూడి డిసి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డికి టిడిపి కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. మండలం పసలపూడి గ్రామంలో మాజీ జడ్పిటిసి కర్రి వెంకట కృష్ణారెడ్డి (జడ్పిటిసి కృష్ణ) ఆధ్వర్యంలో పసలపూడి నీటి సంఘం అధ్యక్షులు, రామచంద్రపురం వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికైన నల్లమిల్లి సత్యనారాయణరెడ్డికి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం ఘనంగా సన్మానించారు. నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డికి గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు మల్లిడి సూరెడ్డి దుస్సాలువా, కొవ్వూరి సుధాకర్‌రెడ్డి , పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కృష్ణారెడ్డి , మాజీ ఎంపీటీసీ వెంకన్న బాబులు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉన్న నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డికి పార్టీ అరుదైన గుర్తింపు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. రామచంద్రపురం డిసి చైర్మన్ కు ఎంపిక చేయడం పట్ల మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అనుసూరి శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ బి. అప్పలస్వామి, యువ నాయకుడు నల్లమిల్లి సతీష్ రెడ్డి, మెడికల్ షాప్ దొరబాబు (గంగి బాబు) సత్తి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, బండారు గోపి, కొవ్వూరి బులిరెడ్డి, కమ్యూనిస్ట్ నాయకుడు కొవ్వూరి సత్తిరెడ్డి, బుంగ పెద్ద, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా పరిష్కరించొద్దు..రీ ఓపెన్‌కి నో ఛాన్స్

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తు న్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ అర్జీలు పట్ల తూ తూ మంత్రంగా పరిష్కారం వద్దని రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పూర్తి నాణ్యతతో మాత్రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, డిఆర్డిఏ పిడి డాక్టర్ వి శివశంకర్ ప్రసాద్ డ్వామా పిడి ఎస్. మధుసూదన్ లు అర్జీదారుల నుండి సుమారుగా 210 అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ అధికారులు బాధ్యతగా పనిచేస్తూ ప్రతీ సమస్యకు పరిష్కారం చూపాలని హితవు పలికారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అందిన సమస్యలకు పరిష్కార చర్యల ద్వారా ప్రజా సంతృప్తిని మరింత మెరుగుపరచాలని సూచించారు. ఆర్థికపరమైన సమస్యలు మినహా, ఆర్థి కేతర సమస్యలన్నింటికీ శత శాతం పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి నిబంధనలకు అనుగుణంగా స్వీకరించిన ప్రతీ సమస్య పరిష్కారం కావాలని దీనిలో ఏమాత్రం రాజీ పడేది లేదని అర్జీల పరి ష్కారంలో బాధ్యతారాహి త్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను తూ తూ మం త్రంగా కాకుండా పక్కాగా నాణ్యతతో పరిష్కరించా లని,ఒక వేళ పరిష్కారానికి నోచుకోకపోతే అందుకు గల కారణాలు కూడా స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయా లన్నారు.అర్జీల పరిష్కా రంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుపరి పాలనే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా పౌరులకి మెరు గైన సేవలు అందించా లన్నారు. పి జి ఆర్ఎస్ విభాగంలో రిసెప్షన్, ఇన్ఫర్మేషన్ కౌంటర్, రిజిస్ట్రేషన్



కౌంటర్లతోపాటు ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు వారి వద్దకే స్వయంగా వెళ్లి మర్యాదపూర్వకంగా సమస్యను అడిగి తెలు సుకొని పరిష్కారానికై తగు చర్యలుగైకొంటున్నట్లు తెలిపారు ఈ యొక్క వేదిక ద్వారా ప్రభుత్వ సేవలను స్థానికంగా పౌరులకు చేరువ చేయాలన్నారు. ముఖ్యమంత్రి వర్యుల పర్యటనలో ఇచ్చిన హామీల పురోగతిపై వారం వారం నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కార్తీక్ జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు జిఎం డిఐసి పీ కే పీ ప్రసాద్, ఉద్యాన అధికారి బి వి రమణ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి నాగలక్ష్మి ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష జిల్లా సహకార అధికారి ఎస్ మురళీకృష్ణ, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ సి హెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనా రాయణ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేయని ఈ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### బెనిఫిట్ షోలుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి ముత్యాల బాబ్జి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో బెనిఫిట్ షోలుకు సంబంధించి అనుమతులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి కొందరు బడా నిర్మాతలు, హీరోలు కోసం బెనిఫిట్ షోలు అనుమతించడం బడాబాబులకు మేలు చేస్తుంది తప్ప, సినీ అభిమానులు జేబులు గుల్ల చేస్తుంది. ఇక ఈ బెనిఫిట్స్ షోలును వ్యాపారంగా మార్చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో బెనిఫిట్ షోలు డిమాండ్ తప్పనిసరిగా ఉంటుంది పెద్ద సినిమాలకు టికెట్ ధరలను ఇష్టాను రీతిలో పెంచేస్తున్నారు టిక్కెట్ ధరలు పెంపు కానీ, పరిమితి కానీ ఎంత కాలానికి అనేది ప్రేక్షకులకు అందుబాటులో లేకపోవడంతో థియేటర్ యాజమాన్యా



లు టిక్కెట్లు పెంచేసి దోచుకుంటున్నాయి. వినోదం కోసం ఎదురుచూసే సామాన్యులు జేబులు గుల్లవుతున్నాయి ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేయని ఈ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నాము అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలియజేశారు.

## బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులలోను సహించేది లేదు

### - అధికారులకు హెచ్చరిక - జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పి గన్నవరం, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల ద్వారా భూవివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని నరేంద్రపురం గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులలోను సహించేది లేదని అధి కారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది ఆలోచన ధోరణిలను మార్చుకొని అంకిత భావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యా న్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభా వంతో పనిచే యాలన్నారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు వీలున్నంతవరకు భూ తగాదాలు అక్కడికక్కడే పరిష్కారించాలని, పరిష్కారం కాని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి నిర్దేశిత ప్రొసీజర్ ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలు పరిష్కారంలో తప్పిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విఆర్ఓ




మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయశాఖ అధికారులు సదస్సులకు హాజరై అందిన సమస్యలను సాధ్యమైనంత వరకు ఆదేరోజు పరిష్కరింరే దుకు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెడుతూ శాశ్వత పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ సభలో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు పిజిఆర్ఎస్ కార్యక్రమం లో ప్రజల నుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్య లేనని కావున ప్రతి ఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పి శ్రీకర్ తాసిల్దార్ పి శ్రీ పల్లవి స్థానిక ప్రజాప్ర తినిధులు తదితరులు పాల్గొన్నారు

### కూటమి ప్రభుత్వ హయాంలో

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి

- ఎమ్మెల్యే సత్యానందరావు
- రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రైతే రాజు అనేది తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి మనకు అన్నదాతగా మనకు అండగా నిలుస్తున్న రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ హయాంలోఉన్న 1674 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేసి రైతులకు అండగా నిలిచామన్నారు.నేడు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బును రైతులకు చెల్లిస్తున్నామని చెప్పారు.రైతులకు అండగా ఉండేందుకు 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ను పునరుద్ధరించామన్నారు.¯ఁతుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గత వైసీపీ సర్కార్ హయాంలో నాశనం చేశారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుపై పూర్తిగా దృష్టి సారించామని తెలిపారు. 2027 డిశంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

### బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి ఆర్డీవో సహకారం కోరిన

## రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేటలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ భవన నిర్మాణానికి సహకారం అందించవలసినదిగా కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణరావు కోరారు. కొత్తపేట ఆర్డిఓ కార్యాలయంలో సభ్యులతో ఆర్డీవోను కలిసిన చైర్మన్ నారాయణరావు దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ స్టోరేజీ భవన నిర్మాణం తలపెట్టగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆర్డీవోకు వివరించారు. తమరు సహకరిస్తే త్వరలోనే భవన నిర్మాణ పనులు చేపడుతామని ఆర్డీవోకు విన్నవించారు. ఆర్డిఓ సమ్మతిని తెలియజేస్తూ తన పూర్తి సహకారాలు అందిస్తానని ఆర్డిఓ పి శ్రీఖర్ తెలియ




జేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కొత్తపేట, రామచంద్రపురం డివిజన్ ఇంచార్జ్ సత్తిరాజు ఆదిత్య కిరణ్ సభ్యులు గుబ్బల మూర్తి తమ్మన సాయిప్రసాద్, గమిడి శ్రీను, భీమేశ్వరరావు మట్టా భాలు తదితరలు పాల్గొన్నారు.

### డి.సి చైర్మన్ మెర్ల గోపాల స్వామిని సత్కరించిన చొప్పెల్ల ఇటుక బట్టి యూనియన్ సభ్యులు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఆలమూరు నీటి సంఘం (డి.సి) చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు మెర్ల గోపాల స్వామిని సోమవారం చొప్పెల్ల ఇటుకు బట్టి యూనియన్ ప్రెసిడెంట్ తోరాటి రాంబాబు, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సుకుమల్ల ఆది పట్టాభి రామన్న ఆధ్వర్యంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ప్రతి రైతు శివారు భూమి వరకు సాగునీటిని అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇటుక బట్టి పరిశ్రమ పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దిక్కుతోచని స్థితిలో బట్టి యాజమాన్యం ఉందన్నారు. బట్టి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల ఇటుక బట్టి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

## వైఎస్ఆర్సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**27వ తేదీన కరెంట్ బిల్లుల మీద జరగబోయే కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలి మాజీ ఎం ఎల్ ఎ**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మాజీ అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి వైఎస్ఆర్సీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు చంద్రబాబు నాయుడు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ చార్జెస్ అని బిల్లును పెంచటం సరికాదు అన్నారు. అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లు వెయ్యించుకుని ఇప్పుడు ప్రజలను హింసిస్తున్నాడు అని దాని పేరే బాదుడే బాదుడు అని అన్నారు. 27వ తేదీన కరెంట్ బిల్లుల మీద జరగబోయే కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలలో ముఖ్య అతిథులుగా మంత్రి, ఎమ్మెల్యే

**కొత్తపేట, రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రా కబడ్డీ అసోషియేషన్ రావులపాలెం సీఆర్సీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సీఆర్సీ ఆవరణలో 50వ రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా,క్రీడాశాఖాల మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు, అలాగే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుగూరి వెంకటరెడ్డి, కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, కొత్తపేట నియోజక వర్గ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త,జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్ రెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన



సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి 26 జట్ల క్రీడాకారులు పాల్గొంటున్నారు. 13 బాలురు విభాగం కాగా, 13 బాలికల విభాగం.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరక్టర్ వీర రాఘవరెడ్డి, చిన్నం తేజారెడ్డి, నందం వీరవెంకట సత్య నారాయణ,గుత్తుల పట్టాభి రామారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, సత్తి రామకృష్ణారెడ్డి, సూర్య తదితరలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో నాటు సారాయితో వ్యక్తి అరెస్ట్



## రిమాండుకు పంపిన సీఐ కె.రామ్మోహనరావు

**కాకినాడ, (సామర్లకోట), విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సామర్లకోట మండలం కాపవరం గ్రామంలో జరిపిన దాడులలో సారాయి విక్రతను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం కాకినాడ జిల్లా సామర్లకోట మండలం కాపవరం గ్రామానికి చెందిన నూతలపాటి వాడపల్లి (36)ను కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిపిన దాడులలో ఐదు లీటర్ల సారాయిని స్వాధీన పరుచుకుని సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకుతరలించినట్లు సిఐ కె రామ్మోహనరావు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై కోటేశ్వర్, ఎంవివి బి కుమార్, వరహాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ సేవ చేసే గుణం ప్రతి మనిషిలోనే ఉండాలి



## అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెల్ల కొండలో రగ్గులు పంపిణీ చేసిన సేవారధి స్వచ్ఛంద సేవకులు రాజవొమ్మంగి మండల పరిధిలోని తెల్ల కొండ గ్రామంలో సోమవారం సేవారధి స్వచ్ఛంద సేవకులు చలి రగ్గులు పంపిణీ చేశారు. గ్రామంలోని అర్హులను గుర్తించి, రగ్గులను అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల ఆఫీస్ సబర్డినేట్ దేవరపల్లి తాతాజీ రగ్గులను దానం చేశారని, సేవారధి స్వచ్ఛంద సేవకులు దూర ప్రాంతాల్లోని దాతలు మరియు లబ్ధిదారులకు మధ్య వారధిగా సేవలను అందిస్తున్నామని చోడి బాబు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సేవారధి స్వచ్ఛంద సేవకులుగా బీరబోయిన ప్రవీణ్, నేతులు జాషువా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





### ఆంధ్రా శబరిమల

# కోటి దీపోత్సవం ఓ అత్యద్భుతం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో అందులోనూ ప్రాముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రాముఖ్యత సంతరించుకుంటున్న కోటి దీపోత్సవాన్ని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం పంచాయతీ శివారు సిద్ధివారిపాలెంలోని ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం అత్యద్భుతంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, భూపతి బిరుదాంకితులు, గౌరవ డాక్టరేట్ పురస్కార గ్రహీత, శంఖవరం వైశ్య ప్రముఖులు, గురుస్వామి కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు నేతృత్వంలో ఇక్కడ ఈ వేడుకను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో కూడా ఈ కోటి దీపారాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దైవ ఆరాధనకు ప్రతీకగా నిలుస్తూ అంధకారాన్ని వెలుగుతో తరిమికొట్టి, మనిషిలో జ్ఞానోదయానికి ప్రాతినిధ్యం వహించే ఈ కోటి దీపారాధన ఉత్సవం అధ్బుత దృశ్య కావ్యంగా నిలచింది. దేశంలోని పలు ప్రాంతాల అయ్యప్ప స్వామి ఆధ్యాత్మిక కేంద్రాల్లోని మూల విరాట్టు ఆలయానికి ఉన్నట్లే సిద్ధివారిపాలెం లోని ఆంధ్రా శబరిమల అయ్యప్ప ఆలయ 18 మెట్లను కూడా ఆవు నెయ్యి, పత్తి ఒత్తులతో వెలిగించిన లక్షలాది ప్రమిదల దీపాలతో అలంకరించి, దైవ ఆరాధన చేసారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

- యువతకు ఉపాధి కల్పించే వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి - జిల్లా ప్రజలకు వంటగ్యాస్ ఉచితంగా అందించాలి
- ప్రజలను కదిలించి ఉద్యమాలు నిర్వహిస్తాం - మీడియా సమావేశంలో సిపిఎం కాకినాడ జిల్లా నూతన కార్యదర్శి కరణం ప్రసాదరావు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, యువతకు ఉపాధి కల్పించే వరకు నిరుద్యోగ భృతి కల్పించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను కదిలించి ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం కాకినాడ జిల్లా నూతన కార్యదర్శి కరణం ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక సుందరయ్య భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ డిసెంబర్ 21,22 తేదీలలో పెద్దాపురం లో జరిగిన సిపిఎం 24 వ జిల్లా మహాసభలలో 11 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నికైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో చిత్తశుద్ధి గా వ్యవహరించాలన్నారు. పెన్షన్ 1000 రూ. పెంచడం అభినందనీయమని, అయితే పెన్షన్ లో తొలగించడానికి సర్వేలు ప్రారంభించారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ కమిటీ లతో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను కదిలించి ఉద్యమాలు నిర్వహించడానికి మహాసభలో ప్రణాళిక రూపొందించామని ప్రసాదరావు తెలిపారు. సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఈజెడ్ పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు రాలేదు కాబట్టి చట్ట ప్రకారం అటువంటి భూములు రైతులకు తిరిగి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తో పాటు జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, ఎం. రాజశేఖర్, జి. బేబిరాణి, కెఎస్ శ్రీనివాస్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజ్ కుమార్, టేకుమూడి ఈశ్వరరావు, సిహెచ్. రమణి, నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సహనం క్షమ సమ్మేళనమే క్రిస్మస్

## - సిటీ ఎమ్మెల్యే కొండబాబు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రేమ, సహనం, క్షమ సమ్మేళనమే క్రిస్మస్ ముఖ్యోద్దేశ్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జిల్లా కార్యక్రమం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతి ధులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పలువురు దైవ సేవకులు క్రీస్తు సందేశం వినిపించారు. కార్యక్రమంలో పాస్టర్లు ఏల్చూరి పాపారావు, జోసెఫ్ బిన్నీ, సాగర్, పలువురు దైవ సందేశకులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

# టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శంఖవరం 2 విలేజ్ హెల్త్ క్లినిక్కును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గణాంకాధికారిణి బి.విజయలక్ష్మి నేతృత్వంలోని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు డాక్టర్ జి.మహేష్, షర్మిల సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ రికార్డ్స్, ఆన్ లైన్ డేటా ఎంట్రీలు అన్నింటిని డాక్టర్ మహేష్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి పరిధిలోని ఆరోగ్య సిబ్బంది అందరికీ ఆరోగ్య కార్యక్రమాలపై, డేటా ఎంట్రీ రిపోర్ట్సుపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పరీక్షలు చేసి తీసుకోవలసిన ఆహారం అలవాట్లు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వారికి ప్రభుత్వ ఆస్పత్రి తరఫున అందుతున్న వైద్య సౌకర్యాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సంపూర్ణ పోషకాహారం గురించి ఆరాతీశారు. ఈ రెండు శాఖల నుంచి అందుతున్న సౌకర్యాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, సి.హెచ్.ఓ. మేరీమణి, పి.హెచ్.ఎన్. కొత్తల మేరీ, హెచ్.వీ. వెంకటలక్ష్మీ, శంఖవరం 2 వి.హెచ్.సి. సి.హెచ్.ఓ. లిల్లీ గ్రేస్, సమీరా, ఏఎన్ఎంలు బ్లాండిన, లక్ష్మీకుమారి, లక్ష్మీ, ఆశ కార్యకర్తలు జి.నాగలక్ష్మి, గనిల నూకరత్నం పాల్గొన్నారు.

# గ్రామసభ బాలల వికాసానికి దోహదం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులకు చిన్ననాటి నుండి గ్రామంలో ఉన్న అభివృద్ధి విద్యా విధానంపై అవగాహన కల్పించడంతో బాలల వికాసానికి గ్రామ సభలు దోహదం చేస్తాయని గ్రామ ప్రత్యేక అధికారి ఇఓ పి ఆర్ డి ఎమ్మెస్ ఎన్ ఆంజనేయులు గ్రామ కార్యదర్శి పిడుగు పాండురంగారావు పేర్కొన్నారు. శనివారం నాడు కాకినాడ రూరల్ మండలం లోని వాకలపూడి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బాలల గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ప్రత్యేక అధికారి ఆంజనేయులు, అధ్యక్షతగా పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యతో పాటు మంచి నడవడికను నేర్పేందుకుగాను గ్రామసభలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయితీ గ్రామ సభలకు ముందు బాలల గ్రామసభ, మహిళల గ్రామసభ అంటూ పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం పాలనా విధానాన్ని స్వర్ణ యుగముగా భావించవచ్చున్నారు. గ్రామ సభలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. పంచాయతీ గ్రామసభల్లో బాలలకు,మహిళలకు కూడా బడ్జెట్ కేటాయింపులు చేరడం జరుగుతుందన్నారు. తీర్మానంశాలను ప్రతిపాదించారు ముందుగా గ్రామ సభలో పిల్లల భాగస్వామ్యం, పిల్లల హక్కులు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిరోధించడం, దివ్యాంగుల, వికలాంగుల, వృద్ధుల పట్ల సముచితంగా ఉండడం, బాలల ఆరోగ్యం పై శ్రద్ధ, పిల్లల అక్రమ రవాణా నియంత్రణ, విద్యార్థుల సత్ప్రవర్తంతో మెలిగేందుకు సూచనలు అంశాలపై చర్చించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి సోషల్ వెల్ఫేర్ అవేర్నెస్ డిస్టిక్ కోఆర్డినేటర్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థి దశలో చిన్న చిన్న ఆనందాలకు లోనై తల్లిదండ్రులను మోసం చేస్తూ చదువును పై శ్రద్ధ పెట్టకుండా నేటి సమాజంలో జరుగుతున్న యదార్థ సంఘటన వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కుండల మణికంఠ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గంటా ప్రసాద్, జనసేన పార్టీ రూరల్ మండల కార్యదర్శి గేదెల చిన్నారావు, వెంకటేశ్వరరావు, విద్య కమిటీ వైస్ చైర్మన్ రమణి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాతలందరికి

## జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు



**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తాళ్ళరేవు మండల పరిధిలోని రైతులకు స్థానిక రైతు ఎస్ వెంకట శివరామకృష్ణ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. విశ్వం వాయిస్ తో ఎస్ వెంకట శివరామకృష్ణ మాట్లాడుతూ రైతు గురించి ఆయన మాటల్లో వ్యవసాయం అంటే ఎన్నో ఒడిదుడుకులతో చేసే పని అని, ఎన్నో నష్టాలు బాధలు ఇబ్బందులు రైతులకు ఎదురవుతుంటాయని అన్నారు. వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉంది అని, అగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ ఉంది అని ప్రపంచానికి సాయం చేసే గుణాన్ని, కల్చర్ ని నేర్పిన వాడు రైతు ఒక్కడు మాత్రమే అని అన్నారు. ప్రపంచ నలు మూలల వ్యక్తులకు ఆహారం సమకూర్చడానికి రైతు నేలను దైవంగా భావిస్తాడని, పంట మాత్రమే తన ప్రాణంగా చూసుకునే వాడు రైతని, స్వేదాన్నిఎరువుగా మార్చి సమస్త మానవాళికి ప్రపంచంలోని జీవాలకు ఆహారాన్ని సమకూర్చేవాడు రైతు అని రైతు గురించి గొప్పగా వివరించారు. ఆయన మాటల్లో చూస్తే ఏ ఒక్క బిడ్డ కూడా పోషకాహార లోపంతో గిడ సబారి పోకూడదని, ప్రపంచంలో ఏ కుటుంబం కూడా రేపుఎలా గడుస్తుందో అన్న చింత ఉండకూడదని, దేశభక్తి ఉన్నవారు ఎవరైనా వ్యవసాయం చేస్తే వారికి రైతు కష్టం విలువ తెలుస్తుంది అని, రైతు గురించి రైతు చేసే వ్యవసాయం గురించి ఒక సంకల్పం ఉన్నదని గుర్తించగలరని అన్నారు.

# కాలిపోయిన స్థలంలోనే పక్కా ఇల్లు కట్టించండి మహాప్రభో...

## - జిల్లా కలెక్టర్‌ను వేడుకున్న 30 మంది బాధితులు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాలిపోయిన స్థలంలోనే పక్క ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతూ బాధితురాలు మైలపల్లి సత్యవతి కాకినాడ కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసింది. సుమారు 30 మంది బాధితులు, పిల్లలతో కలెక్టరేట్‌కు చేరుకున్నారు... కాలిపోయిన స్థలంలోనే పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని నినదించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కాకినాడ 12వ డివిజన్ ఏఎంజీ స్కూల్ వెనుక నవంబర్ 29న తటాకిళు ు పూర్తిగా కాలి పోవడంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రెండవ సారి పిర్యాదు చేశామన్నారు. జగనన్న లేఅవుట్ లలో కొంత మందికి పట్టాలు ఇవ్వడం తప్ప స్థలాలు చూపించలేదని వాపోయారు. కార్యక్రమంలో ఓసుపల్లి మసేనమ్మ, అర్జుల జయమ్మ, పబ్బతి లలిత, మట్టా సత్యవేణి, బొమ్మిడి పరదేశమ్మ, కారే లక్ష్మిదేవి, ఎరుపల్లి ధానమ్మ, మేరుగు అమ్మాజీ, మైని సత్తమ్మ, ఏరుపల్లి మేరి, మేడ అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కూనవరంలో భవాని దీక్ష పూర్తి చేసుకొని

# భవానీలు విజయవాడ చండీ యాగానికి పయనం



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో కార్తీక మాసం మొదలుకొని రెండు నెలలుగా భవానీ దీక్షలు చేస్తున్న భవానీలు, వారి దీక్షను పూర్తి చేసుకుని విజయవాడ చండి యాగానికి పయనమయ్యారు. గురుభవాని శాఖ వెంకట్రావు భవానీ దాదాపు 50 మంది భవానీలకు విరుముడి కట్టి విజయవాడకు పయనం అయ్యారు. ఈ పయనం మూడు రోజులు ఉంటుంది అని. మొదట ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) వెళ్లి అక్కడ శ్రీ ద్వారకా తిరుమల వెంకన్న బాబు దర్శనం చేసుకొని ఆ తరువాత విజయవాడ పయనం అయ్యి అక్కడ గిరి ప్రదక్షిణ దాదాపు 13 కిలోమీటర్లు వరకు కాలినడకన చేసి తరువాత దుర్గా మాతను దర్శించి, విరుముడి ఇచ్చిన తరువాత దీక్ష పూర్తి అవుతుంది అని గురు భవాని శాఖ వెంకట్రావు భవాని తెలియ పరిచారు.

# ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కార్యక్రమం

## - వ్యవసాయ అధికారి పి.చక్రధర్
## - అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగిమండల వ్యవసాయ అధికారి పి చక్రధర్ మాట్లాడుతు మండలంలో 6 ధాన్యం కొనుగోలు కేంద్రలు( జడ్డంగి, శరభవరం వాతంగి, లబ్బర్తి, ధూసరపాము, రాజవొమ్మంగి)ఏర్పటు చేసామని అని, క్వింటా కు గ్రేడ్ -ఎ రకాలకు 2320 రూపాయలు మరియూ సాధారణ రాకాలకు 2300 రూపాయి అని తెలియచేయడం జరిగింది, దళారులకీ కాకుండ , ధాన్యం కొనుగోలు కేంద్రాలకీ ధాన్యం విక్రయించాలనీ, 48 గంటల లోపు డబ్బులు రైతుల ఖాతాలో జమ



అవుతాయని రైతుకు తెలియ చేసారు, కొత లు కోసిన తరువాత ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుడు లేధా టెక్నికల్ అసిస్టెంట్ ను సంప్రదించాలని రైతులకి తెలియచేసారు, అలాగే రాబోయె 2, 3 రోజులు వర్షాలు వచ్చే అవకాశం ఉన్న కారణంగా రైతుల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ చేసారు, ఈ కార్యక్రమంలో ఏఈవో భవానీ, వి ఏ ఏ ఎస్ పాల్గొన్నారు

### కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై అట్రాసిటి నమోదు చేసి

# పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్

## - కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ మోయ్యేటి సూర్య ప్రకాష్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాజ్య సభ సమావేశంలో నూటముప్పై కోట్ల మంది భారతీయులు దైవంగా భావించే భారత రత్న సర్వోన్నత గౌరవం కలిగిన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించ పరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డిపార్ట్ మెంట్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీను,సిటీ కార్యాలయం ట్రెజరర్ పిట్టా అర్జున్,చీకట్ల అనిల్ రాజేంద్ర తదితరులు ఉన్నారు.



## అంబేద్కర్ కోసం మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెసు పార్టీ కి లేదు

రేలంగి శ్రీదేవి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కీ లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ సందర్భంగా రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాటలను వక్రీకరించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. బి. ఆర్. అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీ అని,ఆయన కి సంభందించిన 5 ప్రదేశాలను పంచ తీర్ధ పేరుతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ,ఆయన ఆశయాలకు అనుగుణంగా దళితుడైన రంనాథ్ కొవింద్ ని దేశ రాష్ట్రపతిని చేసింది కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమె అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని ,ఆనాడు అంబేద్కర్ ని ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కి పాలాభిషేకాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేసారు.




డాక్టర్ మూర్తి ఆర్థిక సహాయంతో

## పలు వృద్ధాశ్రమాల్లో అన్న సమర్పణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో తాళ్లపూడి డాక్టర్ మూర్తి ఆర్థిక సహాయంతో 150 మందికి భోజనాలు ఏర్పాటు చేసి కొవ్వూరు వాత్సల్య వృద్ధాశ్రమానికి,కొవ్వూరు గోష్పద క్షేత్రం,రాజమండ్రి పట్టణంలో బొమ్మూరు ప్రాంతంలో ఉన్న వృద్ధులకురుతూ వృద్ధుల ఆశ్రమానికి, బొమ్మూరు గుడ్ కేర్ హెల్పింగ్ హాండ్స్ వృద్ధాశ్రమం,రూతు వృద్ధ ఆశ్రమం భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి నాగరాజు, తొర్లపాటి రాజీవ్, సాధనాల కిషోర్,ప్రభాస్ లు పాల్గొన్నారు.



# చక్రద్వారబంధంలోని ఆ భూమి మాదే

మాతాత చలపతి నాకు వీలునామా రాశారు
నకిలీ వీలునామాతో కొందరు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారు
ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్‌కు చెప్పి క్యాన్సిల్ చేయించాం
మీడియాతో స్థలం వారసుడు కొమ్మిరెడ్డి వెంకట సత్యనారాయణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చక్రద్వారబంధం పంచాయతీ పరిధిలోని వెలు గుబంద గ్రామంలో సర్వే నెంబర్ 688/1బి,689/ 1,690,691)6,లో ఉన్న 5.59 ఎకరాల భూమి తమదేనని కొమ్మిరెడ్డి వెంకట సత్యనారాయణ చెప్పారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ భూమిని తమ తాత చలపతి తమ పేరున రాశారని చెప్పారు. అయితే కొందరు వ్యక్తులు నకిలీ వీలునామాతో ఆ స్థలాన్ని ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారి పేరున రిజిస్ట్రేషన్ చేయించారని, పైగా గుంటూరులో తప్పుడు డెత్ సర్టిఫికెట్ సృష్టిం చారని, ఇది తెలిసిన తాము సబ్ రిజిస్ట్రార్ కు తమ దగ్గర ఉన్న ఒరిజనల్ వీలునామా చూపించి ఆ రిజిస్ట్రేషన్ కేన్సిల్ చేయించామని తెలిపారు.తనకు వారస త్వంగా వచ్చిన ఈ భూమిని తాను విక్రయించానని చెప్పారు. తమ వద్ద కొనుగోలు చేసిన వారు ఆ స్థలాన్ని శుభ్రం చేసుకుంటుంటే కొందరు అడ్డుకున్నారని విచారం సత్య నారాయణ వ్యక్తంచేశారు. ఆయన పేరున ఉన్న వీలునామా పత్రాలను ఆయన మీడియాకు చూపించారు. తమ వారసత్వ ఆస్తిని ప్రసాద్, శ్రీనివాసరెడ్డి అనేవారికి విక్రం ఝంచామని, వారికి హక్కు ఉంది కాబట్టే ఆ స్థలాన్ని శుభ్రం చేసు కుం టున్నారని, కొందరు ఉద్దేశ పూర్వ కంగా దీనిపై వివాదం రేపుతు న్నా రని ఇదితగదని హితవు పలికారు.

# ఉచిత ఇసుక విధానం అమలు కావడం లేదు

- ఇసుక విధానంలో కూటమి అట్టర్‌ఫ్లాప్
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సమాధానం చెప్పాలి
- వైసిపి సీనియర్ నాయకులు డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమల్లో కూటమి ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని, లారీ ఇసుక 8 వేల 500కు పైగానే అమ్మకాలు యధేచ్ఛగా కొనసా గుతున్నాయని వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆరోపించారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి గంగాధర్, నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ అసలు ఉచిత ఇసుక విధానం అమలు కావడం లేదని విమర్శించారు. రాజమహేంద్రవరం కోటిలింగాల రేవు నుంచి గామన్ వంతెన వరకు 15 ఇసుక ర్యాంపులు ఉన్నాయని, అక్కడ ఇసుక డ్రెడ్జింగ్ చేస్తున్నారే తప్ప ప్రజలకు ఉచితంగా ఇవ్వడం లేదన్నారు. బాట చార్జీలు, లోడింగ్ చార్జీలు, లారీకి 2 వేలు ఇలా ఎవరికి ఇష్టమొచ్చినట్టుగా వారు వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా వేల కోట్లు ఆదాయం వచ్చేదని, ఇప్పుడు కూటమి నాయకులు దోచుకోవడమే పరమావధిగా పెట్టుకు న్నారన్నారు. 200 మంది సభ్యులతో బోట్స్‌మెన్ సొసైటీ ఉన్నా వారికి ఏ మేరకు ఇస్తున్నారన్న దానిపై కూడా అగమ్యగోచరంగా ఉందని పేర్కొన్నారు. దీనిపై త్వరలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి ఫిర్యాదు చేస్తామని వెల్లడిరచారు. ఇక ఇసుక బుకింగ్ యాప్ అంతా పెద్ద స్కామ్ అని, ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసినా అక్కడికి వెళ్లి ఫార్మాలిటీస్ ఇస్తే తప్ప ఇసుక రావడం లేదన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రతీ దానికి మాజీ ఎంపీ మార్గాని భరత్‌పై విమర్శలు చేయడమే తప్ప ఈ 8 నెలల పాలనలో నగరానికి చేసిందేమీ లేదన్నారు. నగరంలోని అన్ని పార్కులను, గ్లోగార్డెన్‌ను భరత్ అభివృద్ధి చేసి మౌళిక సదుపాయాలు కల్పించారని, కంబాలచెరువు పార్కును అందంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు అది సర్వనాశనం అయ్యిందన్నారు. కమీషన్ కోసమే తప్ప అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్టుగా కనిపించడం లేదన్నారు. ప్రభుత్వాన్ని అతి తక్కువ కాలంలోనే ప్రజలు దారుణంగా తిట్టుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. అధికారం మీ చేతిలో ఉందని అవినీతి జరిగితే విచారణ జరిపించాలని, భరత్ ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేసారు. ఇవిఎంల మహిమ, కూటమి బూటకపు హామీలతో ప్రజా నిర్ణయానికి భిన్నంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని నక్కా నగేష్ విమర్శించారు. టీడీపీ నాయకత్వంలో జనసేన, బీజేపీ పనిచేస్తున్నాయని ఎద్దేవా చేసారు. మేమేం చేసాం.. మీరేం చేసారో బహిరంగ వేదికపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రభుత్వాన్ని నడిపించడం లేదని, నిర్వహి స్తున్నట్టుగా వ్యవహారం సాగుతోందన్నారు. తప్పిదాలు, ఒప్పిదాలు, నిందించుకోవడం మానేసి చర్చకు రావాలని సూచించారు. 25 శాతం కమీషన్ ఏ కాంట్రాక్టరు ఇవ్వరని, అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, పార్టీకి తృణమో, ఫణమో ముట్టచెప్పడం బహిరంగ రహస్యమేనని వ్యాఖ్యానించారు. దమ్ము, ధైర్యంతో నిలదీ యాలనుకుంటే గౌతమీ సూపర్ బజార్ వ్యవహారంలపై పేర్లు వేసి కరపత్రాలు పంచి పెట్టాలే తప్ప అడ్రస్ లేకుండా వెదజల్లడం సరికాదన్నారు. ఆర్థిక కోణం నుంచే రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో పార్టీ నాయకులు బిల్డర్ చిన్నా, గేడి అన్నపూర్ణరాజు, కాటం రజనీకాంత్, దాది గౌరీ శంకర్, సోడదాసి సుందర్ సింత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాసవిఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 215ఏ కి 111అవార్డులు

విజయోత్సవ సభలో వాసవీయన్స్ ఆనందహేల
మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం : డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రవీణ్ కుమార్
వాసవీ ఇంటర్నేషనల్ సెక్రటరీ బోడా సాయిసూర్య ప్రకాష్ కి అభినందన






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో వాసవి క్లబ్స్ విస్తృత సేవలు అంది స్తున్నాయని, వాసవిఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 215ఏ కి ఈ ఏడాది చేసిన సేవలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో డిస్ట్రిక్ట్ కి 111అవార్డులు లభించాయని డిస్ట్రక్ట్ గవర్నర్ కాళ్ళకూరి కెవిపిఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్ చెప్పారు. లాలాచెరువు రోడ్డులోని వైశ్యా హాస్టల్ లో ఆదివారం సాయంత్రం వాసవి క్లబ్స్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈసందర్బంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కె రవిచంద్రన్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లో ఈ ఏడాది పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ సేవలను గుర్తించిన వాసవి ఇంటర్నేషనల్ 111అవార్డులు ప్రకటించిందని ఆయన ఆనందం వ్యక్తంచేసారు. అలాగే 2025కి ఇంటర్నేషనల్ సెక్రటరీగా బోడా సాయిసూర్య ప్రకాష్ నియమి తులవ్వడం అనందంగా ఉందన్నారు. బోడా సాయి సూర్యప్రకాష్ మాట్లాడుతూ అంత ర్జాతీయ స్థాయిలో 111 అవార్డులు రావడం ఇదే తొలిసారి అన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ లెవల్ లో కూడా అవార్డులు అంద జేయడం ఆనందదాయకమన్నారు. వాసవీయన్స్ అందరూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొం టున్నారని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బాలనాగు కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో 111 అవార్డులు రావడం అత్యద్భుతం గా ఉందన్నారు. మానేపల్లి రమేష్, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ సురేష్ మాట్లాడుతూ ఇంటి అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఊరిలో శాశ్వత ప్రాజెక్టులు వాసవీ క్లబ్స్ చేపట్టా మన్నారు. వైస్ గవర్నర్ యండూరి రాఘవకుమారి, వాసవీయన్ రాణి, డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ ప్రశాంత్, రీజనల్ చైర్మన్లు చంద్రగుప్త, సుధీర్, పలువురు వాసవీయన్లు పాల్గొ న్నారు. ఈసందర్బంగా అవార్డులతో వాసవీయన్స్ ని సత్కరించారు. డాక్టర్ పచ్చిపులుసు కృష్ణారావు పలువురు వాసవి క్లబ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాంగ జాతి అభివృద్ధికి కృషి చేయాలి

- ఘనంగా దిజాంపేట దేవాంగ సంక్షేమ సంఘం మూడవ వార్షికోత్సవం
- దేవాంగ పెద్దలను సత్కరించిన సంఘీయులు
- నూతన అధ్యక్షునిగా గంపా లీలా గిరిజ శంకర్, ప్రధాన కార్యదర్శిగా నల్లా శివశంకర్ రావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దిజాంపేట దేవాంగ సంక్షేమ సంఘం మూడవ వార్షికోత్సవం సోమవారం ఉదయం శ్రీఉమా రామ లింగేశ్వర కళ్యాణ మండపంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించినారు. తదుపరి సంఘ నూతన 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానిలో దేవాంగ కురు వృద్ధులు శ్రీకాలెపు సత్యనారాయణమూర్తి కి సన్మాన పత్రం జ్ఞాపిక అందజేసి సన్మానించుకొనుట జరిగింది. వారికి సన్మాన పత్రం సంఘ సభ్యులు బూడిద వీర్రాజు చదివి వినిపించారు. తదుపరి ది జాంపేట కొ-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బొమ్మన జయకుమార్, వైస్ చైర్మన్ రొబ్బి విజయ్ శేఖర్,డైరెక్టర్స్,ద్వారా పార్వతి సుందరి,కనకం నాగేశ్వరరావు,బీరా శ్రీనివాసరాజు ,పూర్ణిమ ప్రసాద్, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మెంబర్స్, కొమ్మన వెంకటేశ్వరరావు,బళ్ళ సత్యనారాయణను ఈ వేదిక పై ది జాంపేట దేవాంగ సంక్షేమ సంఘ సభ్యులు మెమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్య క్షునిగా గంపా లీలా గిరిజ శంకర్,సహాయ అధ్యక్షునిగా కాసిన వెంకట అప్పారావుని, ప్రధాన కార్యదర్శిగా నల్లా శివశంకర్ రావు,సహాయ కార్యదర్శిగా మొతికి వినయ్ మనోజ్, కోశాధికారిగా పింజెర్ల భాస్కర రావు, సహాయ కోశాధికారిగా ఆకాశపు సాంబని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అందరూ పాల్గొని ఏకీభవించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు రొబ్బి విజయ శేఖర్ దేవాంగ పెద్దలు శ్రీకాలెపు సత్యనారాయణ మూర్తి సంఘన్ని ఉద్దేశించి ప్రసంగించి వారి అభిప్రాయాలు తెలియజేసి మీ సంఘం ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేసి పలు సంఘాలకు ఆదర్శ వంతంగా నిలవాలని కోరుతూ రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘానికి మీ సంఘం ఎప్పుడు తోడుగా ఉం డాలని కోరుతూ.... నూతనంగా సంఘానికి ఎన్నికైన సభ్యు లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బొమ్మన జయ కుమార్ మాట్లాడుతూ దేవాంగు లందరూ ఐకమత్యంతో మెలిగి దేవాంగ జాతికి కృషి చేయాలని సూచించారు.

రెడ్డి పంతులు షాపుఅద్దె గతంకంటే

# మూడురెట్లు అధికం: లక్ష్మీ ప్రసాద్

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ రెడ్డి పంతులు సత్రానికి సంబంధించిన షాప్ నెంబర్ ఒకటికి నిర్వహించిన అద్దె, బహిరంగ వేలంపాటలో గతం కంటే మూడురెట్లు అధికంగా పెరిగిందని రెడ్డి పంతులు సత్రం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గండి వెంకటలక్ష్మి కుమార్ తెలిపారు. సోమవారం రెడ్డి పంతులు సత్రంలో రాజమహేంద్రవరం దేవాదాయ ధర్మాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఇన్స్పెక్టర్ టీ ప్రసాద్ ఆధ్వర్యంలో షాప్ నెంబర్ ఒకటికి నిర్వహించిన బహిరంగ వేలంలో కామిశెట్టి దొరబాబు నెలకి 14,500 రూపాయలు చెల్లించడానికి బహిరంగ వేలంలో పడుకున్నారన్నారు. ఈ బహిరంగ వేలంలో సుమారు 14 మంది,ఐదువేల రూపాయల ధరావత్ చెల్లించి పాల్గొన్నారు. పాటదారుడు ఒక సంవత్సరం అద్దె ముందుగానే చెల్లించాలని, పాటదారుడు ఆ షాపును మరొకరికి అద్దెకి ఇవ్వడం గాని, లిక్కర్, గంజాయి వంటి విక్రయాలు నిషేధం అన్నారు. గతంలో ఈ షాప్ కి నాలుగువేల రూపాయలు మాత్రమే అద్దె వచ్చేదని, సోమవారం నిర్వహించిన బహిరంగ వేలంలో14,500 రూపాయలకు వెళ్లింద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ గణేష్, బదిరెడ్డి దొర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న

## వీఆర్ఏ పై దాడి పోలీసులకు ఫిర్యాదు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ల గ్రామంలో గల ఇసుక ర్యాంపులో ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని మండల అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న నల్గొండ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న బాదంపూడి ముసలయ్యను, ముగ్గళ్ళ గ్రామానికి చెందిన లక్ష్మణరావు అనే వ్యక్తి దౌర్జన్యంగా అనుమతులు లేని ఇసుక ర్యాంపు నుంచి ట్రాక్టర్లతో ఇసుక ర్యాంపుకు బాటలు వేసి ఇసుకను తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్ ఎక్కడికి తీసుకెళ్తున్నారని, ఈ ర్యాంపుకు అనుమతులు లేవని చెప్పడంతో వీఆర్ఏతో వాదానికి దిగి దౌర్జన్యంగా ఇసుక ట్రాక్టర్ ను తీసుకొని వెళ్ళిపోయాడు. వీఆర్వోలు సంఘటన స్థలానికి చేరుకొని వీఆర్ఏ పై దాడిని తీవ్రంగా ఖండించారు. తదుపరి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వీఆర్ఏ ల పై దౌర్జన్యంగా దొంగ వ్యాపారులు తిరగబడుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఈ విషయమై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్పందించి వీఆర్ఏలకు న్యాయం చేయాలని వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కన్నెం రాంప్రసాద్, మద్దాల దుర్గారావు, కొల్లి సూరిబాబు, చిట్టిబాబు కండపాటి రామారావు ముగ్గళ్ళ విఆర్ఓ గోసాల చిన్ని పోలీసులను జిల్లా స్థాయి అధికారులను కోరుతున్నారు.

'మన కోనసీమ కథలు' దీపక్ రాజ్ కి

# గరికపాటి కళా కౌముది అవార్డు

- జనవరి 5న ఐ పోలవరంలో పుల్లెపు తాతయ్య మెమోరియల్ సంస్థ ప్రదానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అవార్డు ప్రదాతలు ప్రజ్ఞ సాహితి, పుల్లెపు తాతయ్య మెమోరియల్ (పిటిఎమ్) సంస్థ పక్షాన గరికపాటి రాజారావు కళా కౌముది అవార్డును ఈ ఏడాది రాజమహేంద్రవరానికి చెందిన రచయిత దీపక్ రాజ్ కి ఇవ్వనున్నట్లు అవార్డు ప్రదాత, సంస్థ వ్యవస్థాపకులు డా. పుల్లెపు వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియ చేసారు. 2025 జనవరి 5వ తేదీన ముమ్మిడివరం నియోజక వర్గంలోని ఐ పోలవరం లో జరిగే పిటిఎమ్ సంస్థ 17వ వార్షికోత్సవంలో ఈ అవార్డుని ప్రదానం చేస్తామని తెలిపారు. దీపక్ రాజు పుట్టింది కోనసీమలో స్థిరపడింది రాజమండ్రిలోనే. ఆయనకు చదువుతో పాటు కళలపట్ల మక్కువ కల్గి,అందులో కూడా ప్రావీణ్యం సంపాదించారు. చిన్నతనంలో రేడియో నాటికలతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం తరువాత స్టేజిమీద. పరిషత్ నాటికలలో నటిస్తూనే...టి.వి. సీరియల్స్ కూడా నటించి ఆతర్వాత సినిమాలలో కూడా నటించారు. కూచి పూడి నృత్య కళాకారుడైన దీపక్ రాజ్ కి సాహిత్యం మీద ఉన్న అభిలాష ఆయన్ని రచయితగా మార్చింది. సెంట్రల్ బ్యాంక్ ఇండియాలో బ్రాంచ్ మేనేజరుగా తన వృత్తి రీత్యా ఎన్నో ఊళ్ళలో పనిచేసారు. ప్రవృత్తి రీత్యా వార పత్రికలకు, మాసపత్రికలకు కథలు రాయడం మొదలుపెట్టి, దాదాపు 68 కథలు,2 సీరియల్స్ రాశారు. ముఖ్యంగా తాను పుట్టి పెరిగిన కోనసీమ చరిత్రను మన కోనసీమ కథలు పేరిట దీపక్ రాజ్ రాసారు. ఈ కథలు చదువుతుంటే... నెమ్మదిగా కోనసీమలో నడుస్తున్నట్లు పంట కాలు వలు దాటుతున్నట్లు, పడవ మీద పెద్ద కాలువలో ప్రయాణిస్తున్నట్లు అనిపి స్తాయని చాలామంది చెబుతారు. ఈ కథల ద్వారా కోనసీమ గురించి సమాజానికి కళ్ళకు కట్టినట్లు చూపించడంలో దీపక్ రాజ్ విజయవంతమ య్యారు. ఈయనలోని ప్రజ్ఞను గుర్తించి గరికపాటి రాజారావు కళా కౌముది అవార్డు అందజేస్తున్నారు. ఈసందర్బంగా దీపక్ రాజ్ కి పలువురు మిత్రులు,శ్రేయోభిలాషులు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు.

# జంబుపట్నం రెవెన్యూ సదస్సులో మూడు ఫిర్యాదులు

-పశ్చిమ గోనగూడెంలో ఏడు ఫిర్యాదులు.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని జంబుపట్నం సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి మూడు ఫిర్యాదులు అందాయని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. అదేవిధంగా పశ్చిమ గోనగూడెం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి ఏడు ఫిర్యాదులు వచ్చాయని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రొంగల దేవిక శ్రీనివాస్, వుల్లి అప్పన్న దొర, ఆర్ఐ రామిరెడ్డి, రెడ్డి పంతులు సత్రం ఈవో లక్ష్మికుమార్, వీఆర్వోలు సూర్యకుమారి, శ్రీనివాస్, సుబ్బయ్య, విలేజ్ సర్వేర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు అధికారుల కుట్రలకు బలైన బ్యాంకు ఆఫ్ బరోడా ఈ.ఓ.ఎ లు



### న్యాయం చెయ్యాలని టిఎన్టియుసి నాయకులు సబ్బితి ఫణేశ్వరరావు డిమాండ్

**కాకినాడ కలెక్టరేట్ :విశ్వం వాయిస్ న్యూస్** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో ఆయన బాధితులతో కలిసి మీడియా తో మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలం బ్యాంకు అఫ్ బరోడా లో కేవలం నామమాత్రపు జీతాలు తీసుకుంటూ ఖాతాదారులను, గ్రామీణ ప్రజలకు రుణాలు మంజూరు చేయించే ఈ ఓ ఎ లు కేవలం బ్యాంకు అధికారులు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునే నేపథ్యంలో వారిని విధుల నుండి తప్పించడం జరిగిందని ఫణేశ్వరరావు తెలిపారు. వారికి జరిగిన అన్యాయం పై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానిపై ఆయన శానుకూలంగా స్పందించి కలెక్టర్కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంత్రి లోకేష్ ఆదేశాలఅనుసారం తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.



### గ్రామ పరిశుభ్రత నా లక్ష్యం రాజవొమ్మంగి మండల

## ప్రధమ పౌరురాలు గొల్లపూడి రమణి

### డ్రైనేజ్ పూడికతీత పనులు

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ రాజవొమ్మంగి మండలంలలో గురువార డ్రైనేజ్ పూడిక తీత పనులను స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది వేగవంతంగా చేపట్టారు.గత నాలుగు రోజులుగా రాజవొమ్మంగి పంచాయతీలో గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో స్థానిక నూకాలమ్మ గుడి వీధి, గాంధీ బొమ్మ సెంటర్, బీసీ కాలనీ, వాల్మీకి నగర్ లో గల డ్రైనేజీల్లో పూడిక తీత పనులును ముమ్మరంగా చేపట్టారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త చెదారం వెలుకి తీసి దోమల నివారణకు క్లోరైనైజేషన్ చేయడం జరుగుతుందని సర్పంచ్ రమణి అన్నారు. అలానే ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపడు తున్నామన్నారు.


విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

GENERAL NEWS

మంగళవారం/24/డిసెంబర్/2024
www.viswamvoice.com






### ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల

## డిప్యూటేషన్స్ తక్షణమే రద్దు చెయ్యాలి



- గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి
- రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం,
- దేవీపట్నం తాసిల్దార్ కరక సత్యనారాయణకు వినతి పత్రం అందజేత
- ఆదివాసి జేఏసీ,పార లీగల్ వాలంటీర్లు..
- రంపచోడవరంలో గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల లెక్చలర్స్ రిలే దీక్షలు
- మద్దతు తెలిపిన ఆదివాసి జేఏసీ నాయకులు.



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లంశేఖర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ అక్రమ డిప్యూషన్లు తక్షణమే రద్దుచేసి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మరియు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు.అలాగే గిరిజన సంక్షేమ గురుకులాల ఔట్సోర్సింగ్ టీచర్స్ మరియు లెక్చర్లను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సి.అర్.టి)గా మార్పు చేసి 2022 పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మొదలైన డిమాండ్లు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ గురుకులాల టీచర్స్, లెక్చరర్స్ రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా 37వ రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొని ఆదివాసి జేఏసీ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం పై సమస్యలపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలంకు మరియు దేవి పట్నం మండల మేజిస్ట్రేట్ తహాసిల్దార్ కరక సత్యనారాయణకు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవీపట్నం మండల కార్యదర్శి,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు,ఆదివాసి సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షులు మడకం వీర వెంకట వరప్రసాద్ దొర , గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు,లెక్చలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు (లీల) మృతి పలు అనుమానాలకు తావిస్తోంది

### న్యాయవాది చిడిపి నకుల సురేష్

**యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా చైర్మన్ కు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ మంగళగిరి అధికారికి ఫిర్యాదు**

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
సీతానగరం మండలం రాపాక గ్రామ పంచాయతీ శ్రీరామనగరం సద్గురు చిట్టిబాబా ఆశ్రమంలో ఇటీవల కాలంలో బందీ అయిన ఏనుగు అనుమానాస్పద మృతిపై సోమవారం న్యాయవాది చిడిపి నకుల సురేష్ యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా చైర్మన్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ కన్జర్వేటర్ ఆఫ్ మంగళగిరి అధికారికి ఫిర్యాదు చేసినట్లుగా విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు. ఏనుగు లీల 19 సంవత్సరాల 6 నెలల వయస్సు గల బందీ ఏనుగు మరణానికి సంబంధించిన తీవ్ర ఆందోళనలు మరియు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఆడ ఏనుగు మరణం చుట్టూ ఉన్న పరిస్థితులు జంతు సంక్షేమం మరియు సంభావ్య నిర్లక్ష్యం గురించి తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. సరిపోని జీవన పరిస్థితులు,ఏనుగును కాంక్రీట్ అంతస్తులో ఎక్కువ కాలం ఉంచిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని ఏనుగులు సహజంగా మృదువైన,సహజ ఉపరితలాలకు అనుగుణంగా జీవిస్తూ ఉంటాయని కాంక్రీట్ అంతస్తులు తీవ్రమైన పాదాల సమస్యలు,కీళ్ల నొప్పులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయని అటవీశాఖ అధికారులు గతంలో తెలియజేసిన సందర్భాలు లేకపోలేదని అన్నారు. ఈ బందీ ఏనుగు మరణానికి సంబంధించిన పరిస్థితులపై సమగ్రమైన మరియు స్వతంత్ర దర్యాప్తు జరగాలని సంబంధిత అధికారులను కోరినట్లుగా తెలిపారు. ఏనుగు పోస్ట్‌మార్టం పరీక్షలో సంబంధిత అధికారులు ఏనుగు ఆరోగ్యంపై ప్రత్యేకత కలిగిన స్వతంత్ర పశు వైద్యుల బృందం నిర్వహించిన సమగ్ర శవపరీక్ష ఆవశ్యకత ఉందని అన్నారు. నిపుణుల అభిప్రాయం మేరకు స్వతంత్ర వన్యప్రాణుల నిపుణులు మరియు జంతు సంరక్షణ నిపుణులతో సంప్రదింపులు అవసరమని అలాగే ప్రాంగణ పరిశీలన సమ్మతిని అంచనా వేయడానికి ఏనుగు ఆవరణ మరియు జీవన పరిస్థితులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం పరిశీలించడం అధికారుల బాధ్యత అని అన్నారు. అలాగే



దాణా పద్ధతుల పరిశోధన కీలకమని దాణా రికార్డుల పరిశీలన, సాక్షులతో ఇంటర్వ్యూలు మరియు సేకరించిన వాటి విశ్లేషణ చర్యలు తప్పనిసరని అయినా గాని కేర్‌టేకర్ పద్ధతుల సమీక్షలో భాగంగా దాణా పద్ధతులు,నిర్వహణ విధానాలు మరియు జంతు సంక్షేమ ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటంతో సహా సంరక్షకుల చర్యలపై పరిశోధన తప్పనిసరని పారదర్శకతలో భాగంగా అన్ని పరిశోధనలు మరియు పరిశోధనాత్మక నివేదికల పూర్తిగా బహిర్గతంగా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు. జవాబుదారీతనంలో భాగంగా ఏదైనా నిర్లక్ష్యానికి లేదా తప్పుకు బాధ్యత వహించే వ్యక్తులు లేదా సంస్థలపై తగిన చర్యలు తీసుకోబడడం జరుగుతుందని చట్టం చెబుతుందని అన్నారు. ఈ ఏనుగుకు న్యాయం జరిగేలా మరియు భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు సమగ్రమైన మరియు పారదర్శకమైన దర్యాప్తు అవసరమై ఉందని న్యాయవాది సురేష్ అన్నారు. ఆశ్రమంలో ఏనుగుకు ఎందుకు ఉన్నట్లుండి ఒక్కసారిగా అనారోగ్యం ఎందుకు ఏర్పడిందని,అసలు స్థానిక మండల పశు వైద్యాధికారి ఇచ్చిన వైద్యం ఏమై ఉంటుందని ఆడ ఏనుగుకు తోడు అవసరమైనప్పుడు పశువైద్యాధికారి నిర్లక్ష్యమైన వైద్య సేవలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు మండల ప్రజల్లో ఆ నోట..ఆ నోటా.. వినిపిస్తున్నాయని అన్నారు.

## జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యాని కి గొడ్డలి పోటు వంటిది

- మన పాలకులు కన్నా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద యాచకులు మిన్న
- ప్రజాస్వామ్యం ముసుగులో నియంత పాలనకు మోడీ సర్కార్ బాటలు.
- ఓటుకు భద్రత లేకపోయే బ్యాలెట్ తోనే ఎన్నికలు జరగకపోయే
- అవినీతి పరులు - భలహీనులతో పాలనకు ప్రమాదం
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేడా శ్రీనివాస్ ఆరోపణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణంతోనే ప్రజాస్వానికి భద్రత అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. భారతదేశంలో 45 శాతం ప్రజలు మోడీ పాలనను వ్యతిరేకస్తున్నారని ,మోడీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు కాపలాదారులుగా పాలన సాగిస్తున్నారని ,మోడీ పాలనలో పేదరికం విస్తృతంగా పెరిగిపోతుందని ,ప్రజలను బిచ్చగాళ్లగా మారుస్తున్నారని, మానవ హక్కులకు, కార్మిక హక్కులకు, భద్రతకు రక్షణ లేకపోతుందని,మోడీ పాలనలో విదేశీ,స్వదేశీ ఆర్థిక పెత్తందారి తనం పెరిగిపోయిందని, ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా అప్రజాస్వామ్యంలో జీవితకాలం రాజ్యాధికారం దక్కించుకునే అత్యాశ దుహంకారంతో జమిలి ఎన్నికలకు మోడీ సర్కార్ కుట్రలు చేస్తుందని,ప్రస్తుత ఎన్నికల ప్రక్రియపై భారతదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వుందని,దానికి తోడుగా జమిలి ముసుగులో ఒకేసారి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినట్టే నని , మోడీ పాలనలో కార్పొరేట్ మోసాలు బారిగా పెరిగి పోయారని ,బ్యాంక్ ల్లో సామాన్యుల సొమ్ముకు భద్రత లేకపోయిందని , ఇప్పటికే భారతదేశంలో మోడీ నాయకత్వాన్ని పెద్ద సంఖ్యలో వ్యతిరేకస్తున్నారని , మోడీ గెలుపు రహస్యం ఈ వి ఎం లేనని ఈ వి ఎం లు వద్దు బ్యాలెట్టే ముద్దు అని మేధావులు , ఉద్యమ కారులు గోంతేత్తి అరుస్తున్నా సంబంధిత శాఖలు కాసుల మత్తులో పడి ప్రేక్షక పాత్రలు పోషిస్తున్నారని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ నుండి సమర్ధులను , దమ్మున్నోళ్లను పార్లమెంట్ కు పంపిస్తేనే ఆంధ్రరాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ వుంటుందని , ప్రస్తుతం మోడీకి బాంచన్ అంటున్నవారే ఉండటం ఆంధ్రుల దురదృష్టం అన్నట్టుగా వుందని, ప్రస్తుత పాలకులు అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయి మోడీ సర్కార్ ను ప్రశ్నించ లేకపోతున్నారని , నేడు ఆంధ్ర రాష్ట్రం నుండి పార్లమెంట్ , రాజ్యసభ కు ఎన్నికైన వారికన్నా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద యాచకులు , నర్తనశాల లు చాలా చాలా బెటర్ అనే వాదనలు బలంగా ప్రజల్లో వినిపిస్తున్నాయని , ఎన్నడైనా సొంత నియోజకవర్గాల సమస్యల కోసం గాని, అభివృద్ధి కోసం గాని చట్ట సభల్లో వారి వాణి వినిపించిన దాఖలాలు ఉన్నాయా ! అని , ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద యాచకులకు ఇచ్చేది బిక్షం అయితే, ప్రజా ప్రతినిధులు ప్రతినెలా తీసుకునేది అధికారిక దోపిడి కాదా ! ఈ రెండిటికి పెద్ద తేడా ఏమి లేదని, ఆంధ్రప్రదేశ్ యుద్ధ ప్రాతిప్రదికన అభివృద్ధి చెందాలన్నా, కోల్పోయిన నష్టాన్ని తిరిగి పొందాలన్నా నేటి పాలకులకు ప్రజలు రాజకియంగా గోరి కట్టాలని, నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణాన్ని ప్రతి ఆంధ్రుడు రాజకీయాలకు అతీతంగా వెన్ను తట్టి ప్రోత్సహించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రులను కోరారు.
సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ డి వి ఆర్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ దుడ్డే సురేష్ , ఎం డి హుస్సేన్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ ,వల్లి శ్రీనివాసరావు, సుంకర వెంకట భాస్కర రంగారావు ,వాడపల్లి జ్యోతిష్ , లంక వీర వెంకట సత్యనారాయణ,దోషి నిషాంత్ , అడపా దేవుడు, మాసా అప్పాయమ్మ , నాగూరి అన్నపూర్ణ , మాసా రత్నకుమారి, మాసా జ్యోతి , దోషి సుజల్ , మాసా భాను ,మాసా దుర్గ దోషి మోక్షి , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు 434 ప్రజా ఫిర్యాదులు



**కాకినాడకలెక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం మొత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలలో (పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జే వెంకటరావు, జేడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణ రావు, సీపీవో పీ త్రినాథ్ తదితర అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-434 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు వివిధ సమస్యలపై అందిన వినతులనుక్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేసి లబ్ధిదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం ఇవ్వాలన్నారు. శాఖల వారీగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### దాక్షారామలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ప్రయోజనాలు సదస్సు

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ద్రాక్షారామ పంచాయతీలో గృహ వినియోగదారులు కొరకు సమావేశం జరిగినది.ఈ పథకం వలన గృహ వినియోగదారుల కొరకు మంత్రి వాసంశెట్టి సుభాష్ అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈ పథకం వలన గృహ వినియోగదారులుకు అతి తక్కువ బిల్లు వస్తుందని,సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు సామర్థ్యం లోడ్ని బట్టి ఒక కిలోవాటుకి 30000 ప్రభుత్వం రాయితీ రెండు కిలో వాట్లకు 60000 ప్రభుత్వం రాయితీ మూడు కిలో వాట్లకు 78,000 ప్రభుత్వం రాయితీ ఇవ్వబడును ఆన్లైన్లోకి వెళ్లి పీఎం సూర్య ఘర్ యాప్ లో అప్లికేషను రిజిస్ట్రేషన్ చేసి కాంట్రాక్టర్స్ ను సెలెక్ట్ చేసుకొనవలెను ఒక కిలోవాటుకు 100 చదరపు అడుగులు రెండు కిలోవాట్లకు 200 అడుగులు మూడు కిలోవాట్లకు 300 చదరపు అడుగులు బిల్డింగ్ పైన చెట్లు నీడ పడని స్థలము ఉండవలెను దీనిపై వినియోగదారులకు అవగాహన సదస్సును మంత్రి శుభాష్ అధ్యక్షతన ఏపీ ఈపీడీసీఎల్ కోనసీమ సర్కిల్ ఇంజనీరు కె. రాజబాబు, రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రత్నాల రావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంచుమర్తి మురళీమోహన్ అసిస్టెంట్ ఇంజనీర్ మేడిశెట్టి వెంకటరమణ రామచంద్రపురం మండలం ఎంపీడీవో,మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి కొత్తపల్లి అరుణ,గణేష్,పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ వినియోగ విద్యుత్ వినియోగదారులు పాల్గొనడం జరిగినది. విద్యుత్ సోలార్ పథకంపై వీరికి అవగాహన కల్పించడం జరిగినది


## సైబర్ నేరాలు ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ అచ్చంపేట జంక్షన్ నందు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్స్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ డి.ఎస్.పి రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ . రమేష్, మరియు ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డీ . రామారావు ఆధ్వర్యంలో రోడ్డు ప్ర మాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు



అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cyber-crime.gov.in) లో నమోదు చేయండి. విద్యార్థిని, విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### మాజి మంత్రి పుట్టినరోజు సందర్బంగా ఏరియా ఆసుపత్రిలో రొట్టెలు బిస్కెట్లు పంపిణీ



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సేవలో ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది.వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి చిట్టిబాబు కి మంత్రి గతంలో చేసిన ఆర్థిక మాట సహాయం చేశారని,ఆ కృతజ్ఞతలు స్వచ్ఛంద సేవలు ద్వారా ఈ కార్యక్రమం చేశామని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దోమ్మలపాటి శ్యామ్ తదితరులు అన్నారు. ఫౌండర్ ఎస్. దుర్గా ప్రసాద్ మరియు అనేకమంది స్నేహితులు మా చిన్ననాటి స్నేహితులు పెద్దలు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, చదువుకున్న స్నేహితులు ద్వారా గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశామని, ఈరోజు ఇది కూడా అందులో భాగంగా ఈ కార్యక్రమం చేశామన్నారు.ఈ సందర్భంగా మా స్వచ్ఛంద సేవలను ప్రోత్సహించాలని కోరారు.అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని ఆసక్తితో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



## ఫైన్ ఆర్ట్‌లా షానాయ కపూర్ చిత్రాలు

షానయ కపూర్ నటుడు సంజయ్ కపూర్ మరియు డిజైనర్ మహీప్ కపూర్ కుమార్తె. ఫ్యాషన్ విషయానికి వస్తే ఆమె ఎప్పుడూ కుర్చీలో అగ్రస్థానంలో ఉంటుందని నిరూపిస్తుంది. మ్యూజికల్ డ్రామా చిత్రం ఆంఖోన్‌కి గుస్తాఖియాన్‌లో ఆమె తొలిసారిగా నటిస్తోంది. ఈ చిత్రంలో నటుడు విక్రాంత్ మాస్సే నటిస్తున్నారు. ఇది రస్కిన్ బాండ్ రాసిన ది ఐస్ హావ్ ఇట్ అనే చిన్న కథ నుండి ప్రేరణ పొందింది. ఆంఖోన్‌కి గుస్తాఖియాన్ షానాయ రెండో సినిమా. ఆమె మొదటి ప్రాజెక్ట్ వృషభ అనే తెలుగు-మలయాళ చిత్రం. వృషభ చిత్రంలో ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌తో కలిసి నటించింది. ఈ చిత్రానికి నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో మేకా శ్రీకాంత్, రామచంద్రరాజు, జహ్రా ఎస్ ఖాన్ మరియు రాగిణి ద్వివేది వంటి ప్రసిద్ధ నటులు కూడా ఉన్నారు. షానయ తన నటనతోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా తన దృష్టిని ఆకర్షించింది.

సినీ వాయిస్ CINEMA



## ఒక్క సినిమా ఫ్లాప్ అయినా పాతాళానికే!

యంగ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి గురించి పరిచయం అవసరం లేదు. ఇంత వరకూ వైఫల్యమే లేకుండా సినిమాలు చేసిన డైరెక్టర్. 'పటాస్', 'సుప్రీమ్',' రాజాది గ్రేట్',' ఎఫ్ -2' ఫ్రాంచైజీ, 'సరిలేరు నీకెవ్వరు',' భగవంత్ కేసరి' ఇలా వరుస విజయాలే ఆయన ఖాతాలో ఉన్నాయి. ఇలా కమర్శియల్ చిత్రాలతో హిట్ అందుకోవడం నేటి జనరేషన్ దర్శకుల్లో అనీల్ కే చెల్లింది. సీనియర్ హీరోలంతా అతడితో నటించడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పటికే వెంకటేష్, బాలకృష్ణకు మంచి విజయాలు అందించాడు. మళ్లీ వెంకటేష్ తో 'సంక్రాంతి వస్తున్నాం' అనే మరో సినిమా కూడా చేసారు. సక్రాంతి కానుకగా ఆ సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. అయితే ఇండస్ట్రీలో సక్సెస్ వచ్చిన తర్వాత ఓ ఫెయిల్యూర్ ఎదురైతే డైరెక్టర్ పరిస్థితి ఎలా ఉంటుందన్నది వివరించాడు. 'వరుస విజయాలు ఎన్ని వచ్చినా? ఒక్క ఫ్లాప్ ఎదురైంది అంటే ఆ డైరెక్టర్ పాతాళానికి పడిపోవాల్సిందే. ఆ డైరెక్టర్ వైపు హీరో, నిర్మాతలు చూసే పరిస్థితి ఉండదన్నారు. అప్పటి వరకు రాసుకుపూసుకుని తిరుగిన వారు కూడా ముఖం చాటేస్తారు. ఇక్కడ హిట్లు ఉంటేనే అవకాశాలు ఉంటాయి. లేదంటే? దుకాణం సర్దుకుని వెళ్లి పోవాల్సిందే. ఇండస్ట్రీలో ఏ రోజు ఎలా ఉంటుందో కూడా చెప్పలేం. ఇది సెక్యూర్ లైఫ్ కాదు. ఫాంలో ఉన్నంత కాలం సినిమాలు చేసుకుంటూ వెళ్లడమే. అది పోయిన తర్వాత అవకాశాలు రాలేదన బాధపడకూడదు' అన్నారు. నిజమే ఒకప్పుడు శ్రీనువైట్ల, వి. వినాయక్ ఇండస్ట్రీకి ఎలాంటి బ్లాక్ బస్టర్స్ ఇచ్చారో తెలిసిందే. నేడు వాళ్లకు పెద్దగా అవకాశాలు రావడం లేదు. శ్రీనువైట్ల అప్పుడప్పుడు అయినా కనిపిస్తున్నారు. కానీ వినాయక్ మాత్రం కనిపించలేదు. అనీల్ రావిపూడి మాత్రం ఎంతో జాగ్రత్తగా సిసనిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. స్టోరీల విషయంలో సాహసాలకు పోకుండా కమర్శియల్ గా సినిమాని ఎలా సక్సెస్ చేయాలో? చేసుకుంటూ వెళ్తున్నాడు. అందుకే ఇండస్ట్రీలో నిలబడ్డాడు.

## రాజాసాబ్ నిర్మాతల 'గరివిడి లక్ష్మి' ప్రారంభం..!

టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ లలో 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' ఒకటి. ఓవైపు భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తూనే, మరోవైపు లిమిటెడ్ బడ్జెట్ లో కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు రూపొందిస్తూ మంచి అభిరుచి గల నిర్మాత





అనిపించుకున్నారు టీజీ విశ్వ ప్రసాద్. ప్రస్తుతం ఈ బ్యానర్ లో 'ది రాజాసాబ్' తో సహా పలు ఆసక్తికరమైన ప్రాజెక్ట్ రూపొందుతున్నాయి. ఇందులో భాగంగా తాజాగా ''గరివిడి లక్ష్మి'' అనే టైటిల్‌తో తమ 48వ చిత్రాన్ని ప్రకటించారు. గరివిడి లక్ష్మి.. ఈ పేరు ఉత్తరాంధ్ర జనాలకు బాగా సుపరిచితమే. గరివిడి లక్ష్మి బుర్రకథ అంటే ఒకప్పుడు విపరీత మైన క్రేజ్ ఉండేది. ఉత్తరాంధ్ర సాంస్కృతిక వారసత్వానికి గణనీయమైన కృషి చేసిన బుర్ర కథ కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగానే ఇప్పుడు ''గరివిడి లక్ష్మి'' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ బయోగ్రఫికల్ డ్రామాలో తెలుగు హీరోయిన్ ఆనంది ముఖ్యమైన పాత్రను పోషించ నుంది. 'సినిమా బండి' ఫేమ్ రాగ్ మయూర్, నరేష్ వీకే, రాశి, శరణ్య, మీసాల లక్ష్మణ్, అంకిత్ కొయ్యా, కిశోర్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటించనున్నారు. ''గరివిడి లక్ష్మి'' మూవీని ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోనిలో గ్రాండ్‌గా లాంచ్ చేసారు. ఎమ్మెల్యే పార్ధసారధి ప్రధాన నటీనటుల మీద క్లాప్ కొట్టగా.. ఎమ్మెల్సీ మధు, మల్లప్ప నాయకర్ కెమెరా స్విచ్ ఆన్ చేసారు. సీనియర్ నటుడు నరేష్, ఆనంది, రాగ్ మయూర్, శరణ్య, నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రైతే దేశానికి వెన్నుముక



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలో గుమ్మిలేరు గ్రామంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారిని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. ముందుగా గ్రామంలో ఉన్న పలువురు రైతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారులుగా ఏర్పడి ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను వివరించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్ర మంలో ఇరుపునేడి పట్టాభి, రెడ్డి నారాయణరావు, యార్లగడ్డ వీర్రాజు, రెడ్డి పట్టాభి రామయ్య, గడ్డం వాసు, రైతులు పాల్గొన్నారు.

### అమలాపురంలో డిసెంబర్ 25న మాజీ ప్రధాని
## అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అమలాపురం పార్లమెంట్ జిల్లా బిజెపి కార్యాలయంలో డిసెంబర్ 25వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో జరుగునున్నాయి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి ఒక గొప్ప రాజనీతజ్ఞుడు వ్యూహ కర్త ఆయన నేషనల్ డెమోక్రటిక్ అలియన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వంలో మొదటి ప్రధానమంత్రి మాత్రమే కాక1999 – 2004 మధ్య కాంగ్రెస్ ఇతర ప్రభుత్వానికి మొదట పూర్తిస్థాయి ప్రధాన మంత్రిగా నాయకత్వం వహించారు వారి పాండిత్యం ప్రజాదరణ కారణంగా మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యారు ఆయన ఆదర్శాల వారసత్వాన్ని రాబోయే తరాలు కూడా అందిస్తూనే ఉంటారు అలాగే డిసెంబర్ 25వ తారీఖున బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో అమలాపురం ఏరియా హాస్పిటల్ లో రోగులకు రొట్టెలు పళ్ళు పంపకం జరుగనున్నది అలాగే పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించవలసిందిగా కోరుచున్నాము కావున యావన్మంది బిజెపి నాయకులు కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి రావలసిందిగా బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు చెరుకూరి గోపాలకృష్ణ కన్వీనర్ ఆకుల వీరబాబు కో కన్వీనర్ కాళ్ళకూరు గోపి , కో కన్వీనర్ కోరారు.

# తాపేశ్వరంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

**- - నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే వేగుళ్ళ లక్ష్యం - సీఎం కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్**



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఉంటారు ఎమ్మెల్యే వేగుళ్ల. ఇటువంటి ఎమ్మెల్యే ఉండడం ఇక్కడ ప్రజల అదృష్టం.అయితే రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉండడం అందరికీ తెలిసిందే,ఏప్రిల్ దాటిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త,రాజనగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు.గతంలో కంటే ఎక్కువ అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. మండపేట మండలం తాపేశ్వరంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ,పెందుర్తి వెంకటేష్‌తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచి వాసంశెట్టి రాజేశ్వరి అధ్యక్షత వహించిగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు,సీఎం కార్యక్రమాల సమన్వయకర్త వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగేశ్వరరావుకు నియోజకవర్గ అభివృద్ధి తప్ప రెండవ పనిలేదని ఎప్పుడు సచివాలయానికి వచ్చిన ఫైల్ తోనే వస్తారని అన్నారు.ఏప్రిల్ దాటిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. గతంలో కంటే రెట్టింపు నిధులతో ఇక్కడ ఎమ్మెల్యే వేగుళ్ళ నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. ఇటువంటి నాయకుడు భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మొన్ననే అంచనాల కమిటీ చైర్మన్గా ఎన్నికయ్యారని.తెలుగుదేశం పార్టీకి మండపేట కంచుకోటగా మారిందని భవిష్యత్తులో ప్రతిపక్షం ఇక్కడ నామినేషన్ వేయడానికి అవకాశం ఇవ్వని విధంగా ఉండాలని నామినేషన్ ఖర్చు కూడా దండగనేల ప్రతిపక్ష నాయకులకు కల్పించాలని ఆ విధంగా అభివృద్ధిని చేయాలని అన్నారు.ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గత 5 పర్యాయాల నుండి తాను ఎన్నికల్లో పోటీ చేస్తూ వస్తున్నానని మొదట్లో అపజయం పొందిన తాపేశ్వరం గ్రామంలో తనకు మెజార్టీ లభించింది అని , అప్పటినుంచి మంచి ఆదరణ చూపిస్తూ వస్తున్నారని తెలిపారు. ఇదంతా తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న అభిమానంతోనే తనను ఆదరించారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 1670 ఓట్ల మెజార్టీని అందించడం తనకు ఆనందం కలిగించింది అన్నారు. 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత భారత దేశంలో అంతకుముందు ఎప్పుడు చేయని ఎన్నో గొప్ప పనులను ఎన్టీఆర్ చేసి చూపించారని చెప్పారు. మహిళల కోసం పేదల సంక్షేమం కోసం కూడు ,గూడు ,గుడ్డ కల్పించిన ఘనత ఎన్టీఆర్కు దక్కిందన్నారు. భవిష్యత్తులో తాపేశ్వరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గోసాల సుజాత , టిడిపి నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి , రెడ్డి ప్రసాదు, ఎరగతపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలు కూడా పాఠ్యాంశంలో భాగమే: మాజీ జెడ్పిటిసి గంగుమళ్ళ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గత కొద్ది రోజుల క్రితం చింతనలంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు సమకూర్చిన నూతన వస్త్రాలను పంపిణీ చేసి తాత్కాలిక వసతులకు కొంత పైకం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ చేతుల మీదుగా అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది పాఠ్యాంశంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం సేవల ద్వారా నిరూపిస్తున్నారని గత కొన్నేళ్లుగా ఈ మండలంలో వరద,కరోనా బాధితులకు ఆహార పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేసారు. విద్యార్థుల విషయాని గమనించి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సంస్థలే కాకుండా వ్యక్తులు కూడా సమాజంలో పట్ల ప్రమాద బాధితుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా అండగా నిలవాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, ప్రిన్సిపల్ కె.మనోహర్,యాలంగి వరప్రసాద్ చోడే జాన్ పాల్,సూరజ్, s.శ్రావణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా
## ప్రభుత్వ విద్యా బోధన

- ఉన్నత విద్యారంగానికి బడ్జెట్లో రూ.23 26 కోట్లు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ, ఉన్నత విద్యకు బడ్జెట్లో రూ.2,326 కోట్లు కేటాయించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలో చింతపల్లి సూరన్న నగర్ లోని శ్రీమతి ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌ను మంత్రి సుభాష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హైస్కూల్ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి, ఆహారాన్ని తిని రుచి చూశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన ఉండాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ముఖ్యంగా హైస్కూల్లో పచ్చదనం, పరిశుభ్రత, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు సత్ప్రవర్తన,మంచి అలవాట్లు వచ్చేలా ఉపాధ్యాయులంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి, వంటశాల ఆధునీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరంలో 75 శాతం హాజరు ఉన్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలవుతుందని అన్నారు. విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురి కాకుండా, వారి మానసిక ఉల్లాసానికి వ్యాయామం, ధ్యానం, మానసిక ప్రశాంతత దిశగా విద్యా బోధన ఉండాలన్నారు. సమాజం పట్ల విద్యార్థులు సత్ ప్రవర్తన, బాధ్యతతో మెలిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, వారి తల్లిదండ్రుల పైన ఉందన్నారు. విద్యా పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com